**వార్తాప్రభ - పంచాంగం**

**7-11-2024 గురువారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం,
వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం.
ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : పంచమి 00:41 వరకు
నక్షత్రం : మూల 11:00 వరకు
వర్జ్యం : 09:19 నుండి 11:00 వరకు
దుర్ముహూర్తం : 11:24 నుండి 12.09 వరకు
రాహుకాలం : 12.00 నుండి 01:25 వరకు
మంచి సమయం : ఏమి లేదు
సూర్యోదయం : 6:16 కి
సూర్యాస్తమయం : 5:43 కి

# బడే అర్జున్ రావు కు నివాళులర్పించిన రాజకీయ పార్టీల నేతలు



**కోదూరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కోదూరు మండలం ప్రముఖులు బడే అర్జున్ రావు వర్ధంతి కార్యక్రమం బుధవారం కోడూరు ప్రధాన సెంటర్ వద్ద గల ఆయన విగ్రహం వద్ద బచ్చు రాజా తనయుడు బచ్చు వెంకటేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా పేదవారికి నూతన వస్త్రాలు, పులిహార పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా కోడూరు మండలంలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొని బడే అర్జున్ రావు విగ్రహానికి నివాళులర్పించి నూతన వస్త్రాలు, పులిహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బడే కృష్ణ, బడే యర్రఅబ్బాయి, గుంటూరు సోంబాబు, పలు రాజకీయ పార్టీ నేతలు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బడే అర్జున్ రావు అభిమానులు పాల్గొన్నారు.

# అన్న జనార్ధన్ క్యారేజ్ లో అన్నదానం



**కాకినాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పరచిన అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీలో 902వ రోజు పేదలకు అన్నదానం నిర్వహించారు. స్వర్గీయ కొనమర్తి సత్యవతి 8వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేయాలని సంకల్పంతో ఈకార్యక్రమం చేపట్టారు. స్వర్గీయ సత్యవతి పట్టమునకు పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. అన్నదానం ఏర్పాటుచేసిన సత్యవతి కుటుంబ సభ్యులకి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ధన్యవాదాలు తెలుపుతూ అన్నదానం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యవతి కుమారుడు కొనమర్తి సుబ్బారావు, కుమార్తె వేగి తిరుమల దేవి, మనవలు ఉదయ్ పవన్ కుమార్, కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ నగర అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు, మండపాక వీర వెంకట సత్యనారాయణ, మండపాక సీతామహాలక్ష్మి, పాల్గొన్నారు.

# ఈ నెల 8న విజయవాడలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభం

**విజయవాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** మాజీ ఐఏఎస్ అధికారి జి .ఎస్ ఆర్ కె ఆర్ విజయ్ కుమార్ ఆశయాలు, ఆలోచనలతో ఆవిర్భవించిన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం విజయవాడ క్లబ్ సమీపంలో ఈనెల 8వ తేదీన ప్రారంభం కానుందని ఆపార్టీ ఆర్గనైజింగ్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ఆవిర్భవించిన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు యనమదల విద్యార్థులు..



**నూజివీడు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా, నూజివీడు మండలం యనమదల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు కృష్ణాజిల్లా గన్నవరం బాయ్స్ హైస్కూల్ జరిగినటు వంటి జిల్లా సాయి సామ్రాబాద్, బేస్బాల్ ఆటలలో ఉమ్మడి కృష్ణాజిల్లా తరుపున పాలొని 6గురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు ఆ పాఠశాల ప్రధానో పాధ్యా యులు నాగరాజు నారు, పిడి నాగేశ్వరరావు గారు తెలియ పర్చారు. పై క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు సాప్టే బాలు సుశాంత్ (10వతరగతి) సుబ్బరాజు (10వ తరగప వేచక్రి (8వ తరగతి) టిడ్బాల్ కు మున్న (10వతరగతి) ప్రేమ్ కుమార్ (8వతరగతి) రిషిత (8వ తరగతి) వీరు గుంటూరు, చిత్తూరు, అనందపురం, తిరుపతి జిల్లాలలో జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారు. ఎంపికైన క్రీడాకారులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజుగారు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యాకమిటి చైర్మన్ పల్లగాని శ్రీనివాసరావు, సర్పంచ్ వరికూటి. వెంకటేశ్వరరావు గ్రామపెద్దలు పల్లెర్లమూడి రామోజీ గారు మరియు గ్రామస్థులు వారి ఆశీస్సులు తెలిపారు. తారాదు నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుని అభినందించారు.

# టెన్నికాయిట్ లో రాష్ట్ర స్థాయి క్రీడలకు జెడ్పి విద్యార్థులు ఎంపిక




**జి.కొండూరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గూడూరు జిల్లా పరిషత్ లో జరిగిన టెన్నికాయిట్ పోటీలలో కృష్ణాజిల్లా సెలక్షన్స్ లో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక అయ్యారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ బుధవారం తెలిపారు. అండర్ 14 స్కూల్ గేమ్స్ టెన్నికాయిట్ విభాగంలో పి.ఉష్రశ్రీ, టి. బంగారం లు, అండర్ 17 విభాగంలో ఎం.దీపిక రాష్ట్ర స్థాయి క్రీడ లకు ఎంపికయ్యారని వెల్లడించారు. వీరు ఏలూరు జిల్లా, చింతలపూడిలో జరగను న్న రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను హెచ్ఎం తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, పిడి ఆర్.సీజర్ రెడ్డి, పిఈటి కె.మాధవరావు పాఠశాల సిబ్బంది అభినందించారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లోనూ రాణించాలని వారు ఆకాంక్షిం చారు.

# మధ్యాహ్న భోజన పథకం నకు వంట పాత్రలు అందజేత



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 6 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేమల్లె గ్రామానికి చెందిన దాత శ్రీ యనమదల భీమ శంకర శ్రీనివాసరావు రూ 30,000 రూపాయలు ఆర్థిక సహాయం తో మధ్యాహ్న భోజన పథకం కుక్కింగ్ ఏజెన్సీవారికి గ్రామ ప్రముఖులు శ్రీ కలపాల రాధా కృష్ణ (చంటియ్య ) ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు N.లూథెర్ పాల్ కు అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రముఖులు వడ్లమూడి వెంకటకృష్ణారావు , కొల్లూరు చంద్రకాంత్ , పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ డి భాస్కరరావు, వెలమర్తి రవిబాబు, సువర్చలా దేవి, కె వెంకట కుమారి, డి రాజేశేఖర్ పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంకు చే వెలుగు మిత్ర సమావేశం



**ఆగిరిపల్లి, నవంబర్ 6 (వార్తాప్రభ) :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆగిరిపల్లి బ్రాంచ్ మరియు అడవినెక్కలం బ్రాంచ్ సి.బి.ఆర్.ఏం. కమిటీ ( కమ్యూనిటీ బేస్డ్ రికవరీ మెకానిజం) మీటింగు స్థానిక అగిరిపల్లి వెలుగు కార్యాలయంలో ఏ.పీ.ఎం. దయాల రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సిబిఆర్ఎం మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా రీజనల్ ఆఫీస్ ఆర్ ఏ.బి.డి.హెడ్ కె.నరేంద్ర వర్మ పాల్గొని, స్వయం సహాయక సంఘాలకు యూబీఐ బ్యాంకు ద్వారా గ్రూపుకి 20 లక్షలు రూపాయల బ్యాంకు లింకేజీ లోన్లు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని, అర్హత కలిగిన ప్రతి సంఘం వారు సీసీఎల్ లోన్స్ తీసుకోవాలని, తిరిగి సక్రమంగా చెల్లించాలని, బ్యాంకు లింకేజీ రికవరీ మొత్తాన్ని సంబంధిత బ్యాంకు బ్రాంచ్ లోనే జమ చేయాలని, బీసీ పాయింట్లలో ఎవరూ కట్టవద్దని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని తెలియజేశారు. ఏపిఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ రుణాల రికవరీ లో ఆగిరిపల్లి మండలం జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉందని, బ్యాంకు లింకేజ్ కి అర్హత కలిగిన సంఘాలన్నీ కూడా బ్యాంకు లింకేజీ లోన్లు తీసుకోవాలని, మహిళలందరూ పారిశ్రామికవేత్తలుగా వ్యాపారవేత్తలుగా తయారు కావాలని తెలియజేశారు. అలాగే యూబీఐ బ్యాంకు లో ఉన్నటువంటి సమస్యలను బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో యు.బి. ఐ. ఆగిరిపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎం.జగన్ మోహన్ రావు , యు.బి.ఐ.అడవినెక్కలం బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్, యు.బి. ఐ.ఫీల్డ్ ఆఫీసర్ కె.అరవింద్ , సీసీలు దివ్య , లక్ష్మి,హుసేన్ బీ, అకౌంటెంట్ రజిత,కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు, వి.ఓ.ఏ.లు, బుక్ కీపర్ లు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటం బహుకరణ



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 6 (వార్తాప్రభ) :** రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో గ్రేడ్ 2శాఖ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటంను గ్రంథాలయాధికారి సుబ్రహ్మణ్యం కు రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివరావు రాయల్ అందించారు. ఈ కార్యక్రమంలో రాణా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సుంకర ప్రణవ్ నాయుడు, వై రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ రూముకు పునర్జీవం



**విస్సన్నపేట,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గతంలో లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన డిజిటల్ రూమ్ నిన్నటి వరకు స్టోర్ రూమ్ గా ఉన్న విషయం సర్వత్రా తెలిసిందే. ద్రాతృత్వం కలిగిన లయన్స్ క్లబ్ సభ్యులు ప్రశ్నించడంతో యాజమాన్యం స్టోర్ రూమ్ గా ఉన్న డిజిటల్ రూమ్ లో యధావిధిగా విద్యార్థిని విద్యార్థులకు సేవలందించేందుకు సుముకుత వ్యక్తం చేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఎవరైనా ఒక వస్తువు వితరణగా అందిస్తే దానికి స్ఫూర్తిగా వేరొకరు మరింత ఉత్సాహంతో అదే బాటలో అడుగు వేసే విధంగా వితరణ పొందిన వారు ఉండాలని అప్పుడే ఆ వితరణకు విలువ ఉంటుందని పలువురు అంటున్నారు.

# ముమ్మరంగా తెలుగుదేశం సభ్యత్వం



**కృత్తివెన్ను,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం ఎండపల్లి పంచాయతీలో ఈరోజు తెలుగుదేశం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో గల గ్రామాల నుంచి అనేకమంది వచ్చి తెలుగుదేశం పార్టీలో తమ సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాంబాబు బాబురావు బుల్లెట్ శ్రీను గంటయ్య యాదిరెడ్డి కొండ మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు కార్యకర్త వెంకటేశ్వరరావు వంటి తదితరులు సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణా తరగతుల సమయాన్ని కుదించాలి..

- శిక్షణ కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ సిబ్బంది ని నియమించాలి........
- శిక్షణా కేంద్రాలలో పీహెచ్ సి వైద్యుల పర్యవేక్షణ ప్రతీ రోజు ఉండాలి...
- డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి శ్రీను డిమాండ్




**విజయవాడ, నవంబర్ 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర స్థాయి లో ఉపాధ్యాయుల కు నిర్వహిస్తున్న రెసిడెన్సీయల్ శిక్షణా తరగతుల సమయాన్ని కుదించాలని మరియు శిక్షణ కేంద్రాల లో ఫస్ట్ ఎయిడ్ సిబ్బంది ఏర్పాటు చేయాలని డెమొక్రటిక్ పిఆర్టీయు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమొక్రటిక్ పీ.ఆర్.టి యు,ఇబ్రహీంపట్నం మండల శాఖ నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను మాట్లాడుతూ రాష్ట్రం లో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు ఉదయం 8 గంటలకు నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం వల్ల 50 సంవత్సరాలు వయసు పైబడిన ఉపాధ్యాయులు ఒత్తిడికి లోనవుతున్నారని రెసిడెన్షియల్ ట్రైనింగ్ కావడం వల్ల ఎమర్జెన్సీ సమయంలో సహాయకంగా ఉండడానికి ఫస్ట్ ఎయిడ్ సిబ్బందిని నియమించాలని ప్రతిరోజు పి.హెచ్.సి డాక్టర్ల సందర్శన కూడా ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులను ఆయన కోరారు ఈ కార్యక్రమం లో మండల శాఖ అధ్యక్షురాలు ఆదిలక్ష్మి., జిల్లా కార్య దర్సులు వెంకటేశ్వర్లు , లాల్ రాష్ట్ర కార్యదర్శి పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీని నెరవేర్చటమే నా లక్ష్యం - ఎమ్మెల్యే కొలికపూడి



**విస్సన్నపేట,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల వెలుగు కార్యాలయంలో బుధవారం ఉదయం జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిఎం వనజాక్షి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఎన్ డి ఏ ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు ఉపాధిని అందించేందుకు హామీ ఇచ్చిందని నియోజకవర్గ పరిధిలో తన వాటా ప్రకారం తన వంతు ఎన్నికల హామీను నెరవేర్చుకుంటానన్నారు .టెట్ ఎస్సై గ్రూప్ వన్ గ్రూప్ టూ డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అంతేకాకుండా తిరువూరు మండలంలో 36 మంది యువతను ఎన్నిక చేసి పదిమంది బిసి ఎస్సి 10 మైనారిటీ 10 ఎస్టి ఆరుగురు అందరికీ తన సొంత ఖర్చులతో బస్సు ఏర్పాటు చేయడమే కాకుండా హైదరాబాద్ పంపి వారు ఎన్ ఐ ఆర్ టి కోర్సులలో వారు కోరుకున్న కోర్సు నందు శిక్షణ ఇచ్చి వారి బంగారు భవిష్యత్తుకు వారే బాటలు వేసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతోంది అన్నారు. ఎంపీడీవో చిన్నరాట్నాలు వైస్ ఎంపీపీలు రెడ్డి శ్రీనివాసరావు గాజుల శ్రీనివాస్ రావు, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు, కొండపర్వ సర్పంచి జి రమేష్ బాబు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎంపీటీసీ గద్దల మల్లయ్య మాట్లాడుతూ అధికారులందరూ మూడు సంవత్సరాలుగా హాజరు కావడం లేదని అధికారుల పనితీరు బాగాలేదని స్థానిక దళితవాడలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయని ఆర్ అండ్ బి అధికారులు అందుబాటులో ఉండటం లేదని మేరువా మట్టి పేదవానికి అందటం లేదని పలు సమస్యలు శాసనసభ్యులు ముందు ఉంచటం జరిగింది. మెరువా మట్టి కావలసిన గృహాల యజమానులు మండల తాసిల్దార్ కు దరఖాస్తు చేసుకొని ఆమోదముద్రతో ప్రభుత్వం అందించే ఉచిత ఇసుకతో అనుసంధానంగా సొంత ఇంటి కలల సహకారం చేసుకోమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో ఆలయ చైర్మన్ వెంపటి శ్రీ కృష్ణ జనార్ధన రావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శాసనసభ్యులు చంద్రశేఖర స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కొలికిపూడి పాల్గొని పలు విషయాలు చర్చించారు ఆస్పత్రి కమిటీ సభ్యులు మురుగుల ప్రసాద్, సంబారు నాగలక్ష్మి, నాదెళ్ల నాగమణి ,వడ్లమూడి చంటి, తుమ్మలపల్లి అనిల్, కిలారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు మృతి



**ఆగిరిపల్లి, నవంబర్ 6 (వార్తాప్రభ) :** గుండెపోటుతో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు టీవీ రత్నకుమార్ మృతి చెందిన సంఘటన ఆగిరిపల్లి మండలం, తోటపల్లి హీల్ స్కూల్లో బుధవారం చోటుచేసుకుంది. జిల్లాలోని ఉండి మండలం, ఉండ్రు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రత్నకుమార్, తోటపల్లి హీల్ స్కూల్ లో జరుగుతున్న పాఠశాల నాయకత్వ అభివృద్ధిపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి ఈనెల 4వ తేదీన వచ్చారు. ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన సుమారు 200 మంది ఉపాధ్యాయులు ఈశిక్షణలో ఉన్నారు. బుధవారం తెల్లవారుజామున వచ్చిన గుండెపోటుతో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రత్నకుమార్ ఒక్కసారిగా కూలబడి మృతి చెందినట్లు ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారి 2 కొవ్వలి ఆనందకుమార్ తెలిపారు. అనంతరం విషయాన్ని విద్యాశాఖ అధికారులకు తెలపడంతో, శిక్షణ తరగతులను రద్దు చేసి, రత్నకుమార్ మృతికి సంతాపం తెలిపారు. తిరిగి శిక్షణ కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించేది తెలియజేస్తామన్నారు.

# మహిళ మెడలో గోల్డ్ చైను చోరీ

**జి.కొండూరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ మహిళ మెడలో బంగారు చైను చోరీ చేసిన సంఘటన మండలంలోని గడ్డమణుగు గ్రామ శివారులో కె జి వై రహదారి లో బుధవారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండలంలోని కొత్తూరుకు చెందిన వీరంకి వెంకాయమ్మ తన కుటుంబ సభ్యులు వీరంకి శ్రీనివాసరావు, రేవతితో కలిసి వీర్లపాడు మండలంలోని అల్లూరు గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమానికి వెళ్లేందుకు బైక్ పై బుధవారం ఉదయం బయలు దేరారు. జి.కొండూరు మండలం గడ్డమణుగు గ్రామ శివారులోకి రాగానే అదే సమయంలో వెనక నుంచి బైకుపై వచ్చిన వ్యక్తి వెంకాయమ్మ మెడలో ఉన్న బంగారు చైను లాక్కొని ఉడాయించా డు. బంగారు చైను మూడు కాసులు ఉంటుందని వెంకాయమ్మ తెలిపారు. వెంటనే ఆమె జి.కొండూరు పోలీసులకు పిర్యాదు చేసింది. ఎస్ఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# మొక్కలు నాటుదాం పర్యావరణానికి పరమపద సోపానం అవుదాం



**విస్సన్నపేట,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో డివైడర్లపై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు, ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఈవో హరికృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ దేవ సహాయం వైసీపీ నాయకులు పిల్లి రాజేష్, కోటేశ్వరరావు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఇంటా మొక్కలు నాటుకోవాలని ప్రతి ఇల్లు పచ్చగా ఉంటే వార్డు పచ్చగా ఉంటుందని వార్డులు పచ్చగా ఉంటే గ్రామం గ్రామాలు పచ్చగా ఉంటే మండలం అదేవిధంగా జిల్లా ఆపై రాష్ట్రం పచ్చగా ఉంటుందన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకం అనేది పరమపద సోపానమని వారు అన్నారు.



**టీటీడీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా మూడోసారి ప్రభుత్వం చే నియమించబడిన మాజీ శాసనసభ్యులు జంగా కృష్ణమూర్తి యాదవ్ ని అభినందిస్తున్న అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి కే శ్రీనివాసులు యాదవ్**

**–బెంగళూరు, నవంబర్ 6 (వార్తాప్రభ) :**



ఏపీ సచివాలయంలో ఏపీ విద్యుత్ శాఖ వివిధ విభాగాల్లో భర్తీ చేయనున్న నామినేటెడ్ పోస్టులలో బీసీ లకు ప్రాతినిధ్యం కల్పించవలసినదిగా కోరుతూ ఏపీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ ముప్పసాని రామకృష్ణ యాదవ్ తో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత కి వినతి పత్రం అందచేస్తున్న బి. సి.నేత పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**–అమరావతి,నవంబర్ 6 (వార్తాప్రభ) :**





మాజీ పార్లమెంట్ సభ్యులు ఎం అంజన్ కుమార్ యాదవ్ నేతృత్వంలో రాజ్యసభ సభ్యులు ఎం అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఎన్టీఆర్ స్టేడియం లో జరిగిన సదర్ ఉత్సవంలో బోయినపల్లి యువ నాయకులు చింతల మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్న చిత్రం **-వార్తా ప్రభ, హైదరాబాద్**

## జవహర్ నగర్ కార్యాలయంలో జెట్టింగ్ మిషన్ వాహన పూజా కార్యక్రమంలో పాల్గొన్న.

## మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,



**జవహర్ నగర్, నవంబర్, 06:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మిషన్ వాహన పూజా కార్యక్రమంలో మేయర్ డిప్యూటీ మేయర్ పాల్గొని పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమున్సిపల్ సిబ్బందికి పని భారం తగ్గించే విధంగా ఆధునిక యంత్రాంగంతో జవహర్ నగర్ ని శుభ్రపరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, కార్పొరేటర్లు, రాజ్ కుమార్, బల్లి రోజా శ్రీనివాస్, శారదా మనోధర్ రెడ్డి, వేణు కుమార్, నవీన్ కుమార్, పొన్నగంటి బాబు, ప్రేమల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, మరియు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్స్ అవసరం మేరకు మాత్రమే వాడాలి!!

- డ్రగ్స్ అలవాటు భవిష్యత్తును నాశనం చేస్తుంది
- మహిళలకు, పెద్దలకు గౌరవం ఇవ్వాలి
- రామగుండం షీ టీం సభ్యులు, కానిస్టేబుల్ సుమలత



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**స్మార్ట్ ఫోన్స్ అవసరం మేరకు మాత్రమే వాడాలి అని సూచిస్తూ గోదావరిఖని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు రామగుండం షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, ఆన్ లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యురాలు, కానిస్టేబుల్ సుమలత మాట్లాడుతూ......డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. మహిళలకు, పెద్దలకు గౌరవం ఇవ్వాలి అని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలన్నారు. మహిళలు, విద్యార్థినిలు వేధింపులకు గురి అయితే షీ టీమ్ నెంబర్ 6303923700 సంప్రదించాలన్నారు. అవగాహన సదస్సులో స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష, వైస్ ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరి ఫంక్షన్ హాల్ ముమ్మాటికి నాళా కబ్జానే!!

- కబ్జాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు
- ఒక్కరి కోసం వందల మంది ఇబ్బందులు పడవద్దు
- 46వ డివిజన్ కార్పోరేటర్ పాతిపెల్లి లక్ష్మీ ఎల్లయ్య



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**అడ్డగుంటపల్లి చెరువులో నిర్మించిన సిరి ఫంక్షన్ హాల్ ముమ్మాటికి నాళా కబ్జానే అని తెలిపారు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పోరేటర్ పాతిపెల్లి లక్ష్మీ ఎల్లయ్య. ఈ మేరకు బుధవారం కార్పోరేటర్ మీడియాతో మాట్లాడుతూ.. .కబ్జాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు అని అన్నారు. ఒక్కరి కోసం వందల మంది ఇబ్బందులు పడవద్దు అనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులు ఫంక్షన్ హాల్ కూల్చి వేశారని, అతి త్వరలోనే నాళా పునర్రూపాన్ని సంతరించుకుంటుందని, తద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు అన్ని రకాల పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# టార్గెట్ "ఈజీ మనీ"!!

- సైబర్ కేటుగాళ్ల ఉచ్చులో పడవద్దు
- సీనియర్ సిటిజన్స్ అప్రమత్తంగా ఉండాలి
- డిజిటల్ మోసానికి గురైతే డయల్ 1930
- రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్







**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**టార్గెట్ "ఈజీ మనీ". అతి తక్కువ సమయంలో ఈజీగా డబ్బు సంపాదించడానికి సైబర్ నేరస్తులు అనేక మోసపూరిత పనులకు పాల్పడుతున్నారు అని తెలిపారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు బుధవారం ఎన్టీపిసి మిలీనియం హాల్లో గోదావరిఖని, ఎన్టీపిసి, రామగుండం ప్రాంతాల సీనియర్ సిటిజనులకు సైబర్ క్రైమ్ నేరాల అవగాహన సదస్సు నిర్వహించారు రామగుండం సైబర్ క్రైమ్ పోలీసులు. ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు రామగుండం సీపీ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటిజనులకు పలు సూచనలను చేశారు. సైబర్ కేటుగాళ్ల ఉచ్చులో పడవద్దు అని తెలిపారు. ఓటిపిలు ఎవరికి తెలియజేయవద్దన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు అన్నారు. లక్కీ లాటరీ, ఉచిత బహుమతులను నమ్మవద్దన్నారు. తెలియని, అనవసర లింకులను, యాప్ లను ఇన్-స్టాల్ చేయవద్దన్నారు. ఆన్లైన్ మోసానికి గురి అయితే 1930 నెంబర్ డయల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. సీనియర్ సిటిజెన్లు మొబైల్ వాడకం పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవగాహన సదస్సులో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సైబర్ క్రైమ్ సిబ్బంది, అధిక సంఖ్యలో సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు.

# కూల్చివేతలు కాదు... కక్షపూరిత చర్యలు!!

- ప్రజాస్వామ్యాన్ని చంపుతాండ్రు
- పొట్ట కొట్టే పనులు చేస్తాండ్రు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గ ప్రాంతంలో జరుగుతున్నది కూల్చివేతలు కాదు... కక్షపూరిత చర్యలు అని కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్. ఈ మేరకు బుధవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయాన్ని బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, శ్రేణులతో కలిసి ముట్టడించారు మాజీ ఎమ్మెల్యే. కార్యాలయంలో బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులకు టీఆర్ఎస్ నాయకులకు తోపులాట జరిగింది. పోలీస్ ఫోర్సుతో బయటకు లాక్కెళ్ళిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చందర్ మీడియాతో మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ప్రజాస్వామ్యాన్ని చంపుతాండ్రు అని అన్నారు. పొట్ట కొట్టే పనులు చేస్తాండ్రు, గోదావరిఖనిలో జరుగుతున్న చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నారని ఇక కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదు అని హెచ్చరించారు. నిరసన ధర్నా బైఠాయింపు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్, కార్పొరేటర్లు పెంట రాజేష్, కృష్ణవేణి, నాయకులు సంధ్యా రెడ్డి, నూతి తిరుపతి, తోకల రమేష్, అచ్చె వేణు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ




**హైదరాబాద్ నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**గత కొన్ని సంవత్సరాల నుండి రాష్ట్ర యాదవుల అభ్యర్థన మేరకు ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "సదర్" సమ్మేళనం ను రాష్ట్ర పండుగగా గుర్తించి సంబంధిత జి.ఓ. విడుదల చేసినందుకు అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీంద్రనాథ్ యాదవ్ లు హర్షం వ్యక్తం చేశారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ అధ్యక్షతన బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో బాబు రావు యాదవ్ మాట్లాడుతూ దీపావళి మరుసటి రోజునుండి జరగే తెలంగాణ పండుగ యాదవ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిల్చిన సదర్ పండుగను రాష్ట్ర పండగ గుర్తించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంత్రి పదవి మరియు నామినేటెడ్ పదవులలో యాదవులకు సముచిత స్థానం కల్పించినట్లయితే యాదవుల మదిలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరా స్థాయిగా నిలబడుతుందన్నారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసినందుకు స్వాగతిస్తున్నామని అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని అన్నీ జిల్లాల అధ్యక్షులు తక్షణమే కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలపాలని బాబు రావు యాదవ్ ఆదేశించారు.అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ కుల గణన సంబంధిత అంశాలపై కోర్టు తీర్పుల నేపద్యంలో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అమలయ్యేందుకు వీలుగా బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసినందుకుగాను, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి గురించి నిరంతరం ఆలోచించి, కుల గణన చేపట్టి, రిజర్వేషన్లను సమానంగా అందించాలని దృడ సంకల్పంతో ఆలోచించిన బీసీల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. అలాగే నవంబర్ 6వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదలు పెట్టబోతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని యాదవులు అందరు కూడా "యాదవ్" అని తప్పకుండా రాపించాలని అఖిల భారత యాదవ మహాసభ తరపున వారు ప్రతి ఒక్క యాదవ కుటుంబాలను కోరారు. లేనిచో మన తమాషా ప్రకారం రాజకీయంగా, రిజర్వేషన్లలో అన్నిటిలో వెనుక పడిపోయే అవకాశం ఉంది అని ఆయన తెలిపారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని ఒక దృఢ సంకల్పంతో అధికార పార్టీతో పోరాటం చేస్తూ ముందుగా కాంగ్రెస్ మరియు కూటమి పాలిత ప్రాంతంలో కుల గణన చేపట్టే విధంగా ఆయా సీఎంలకు తగు సూచనలు చేసి కుల గణన చేపట్టే విధంగా చేస్తున్నందుకు గాను, అర్హులకు రిజర్వేషన్లలో వారి వాటా వారికి చేరే విధంగా సంకల్పించినందుకు రాహుల్ గాంధీ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. సదర్ సమ్మేళన పండుగ రాష్ట్ర పండుగ హోదా కలిపించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కి మరియు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి ఐ రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఏం. రాజేందర్ యాదవ్, మైల్ కోల్ బాల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డి హరిబాబు యాదవ్, కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులు కన్నె రమేశ్ యాదవ్, సి లడ్డు యాదవ్, దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, గండి జగన్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మైల్కోల్ మహేందర్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఏం విజయ్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ యేషాం మనీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ:నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసి ంహస్వామి దేవస్థానం-వెంకటాపురం నందు శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా కరపత్రాలు,ఇన్విటేషన్ కార్డ్స్, గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రిక ను శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన దేవస్థానం కార్యనిర్వాహక అధికారి సల్వాది మోహన్ బాబు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు,సిబ్బంది,గ్రామ పెద్దలు,సీనియర్ నాయకులు కొమరెడ్డి నరేష్ రెడ్డి పాల్గొన్నారు.



# హైదరాబాద్

## జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన

## మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,



**జవహర్ నగర్, నవంబర్, 06:(వార్తా ప్రభ )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమంలో భాగంగా బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ శాంతి కోటేగౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ సర్వేను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో భాగం కావాలని, ప్రతి కుటుంబ సభ్యులు మీ ఇంటి వద్దకు వచ్చే అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ సర్వే ద్వారా మన సమాజంలోని ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి మరియు కులగణన సర్వే కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, కార్పొరేటర్లు, రాజ్ కుమార్, బల్లి రోజా శ్రీనివాస్, శారదా మనోధర్ రెడ్డి, వేణు కుమార్, పొన్నగంటి బాబు, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏలె చంద్రశేఖర్



**వలిగొండ: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**పట్టణ కేంద్రంలోని దీపావళి పండుగ రోజు వలిగొండ మూసీ నదిలో పడి మరణించిన చిన్నారుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎలే చంద్రశేఖర్ బుధవారం పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి వెళ్లి మరణించిన చిన్నారుల తల్లిదండ్రులను కలిసి ఓదార్చి,ధైర్యం చెప్పి రెండు కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం చంద్రశేఖర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్,ఎదురుగట్ల వెంకటేశం,అప్పిశెట్టి సంతోష్,బుంగమట్ల మహేష్,మందాడి రంజిత్ రెడ్డి,ఆమగంటి శివ,రేగు శ్రీధర్,ఎర్రవోలు జంగయ్య,కీర్తి వెంకటేశం,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో కబ్జా కథలు నడవవు!!

- ఎమ్మెల్యే అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తున్న ప్రజానాయకుడు
- గందరగోళం సృష్టించే బిఆర్ఎస్ నాటకాలు ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వంలో కబ్జా కథలు నడవవు అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మీడియాతో నాయకులు మాట్లాడుతూ...... రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తున్న ప్రజానాయకుడు అని అన్నారు. కబ్జాలు చేసి నిర్మించిన అక్రమ కట్టడాలను, నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో కచ్చితంగా కూల్చివేసుడే అని, ఎంతటి వారిపై అయిన కూడా కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే, గందరగోళం సృష్టించే బిఆర్ఎస్ నాటకాలు ప్రజలు నమ్మరు అని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు మీడియాతో ముఖంగా మాజీ ఎమ్మెల్యే చందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కౌంటర్ ఇచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ ఎస్ లో చేరికలు

**బెల్లంపల్లి నవంబర్ 06 (వార్తాప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి పట్టణంలోని రెండో వార్డు లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన యువకులు సుమారు 200 మంది మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పథకాలు అందించడంలో విఫలమైంది అన్నారు, ప్రభుత్వ పాలనపై రాష్ట్రంలోనే బెల్లంపల్లి పట్టణంలో మొదటిసారిగా తిరుగుబాటు మొదలైందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎన్నో పథకాలు అందచేశామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్వి , చంద్రశేఖర్ లతో పాటు వార్డు ప్రజలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ట్రంప్ 2.0... భారత్-యూఎస్ సంబంధాలపై ప్రభావం ఎంత?

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పలు సర్వే సంస్థల అంచనాలను తలకిందులు చేస్తూ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు! దీంతో.. ఆయన రెండోసారి అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సమయంలో... ట్రంప్ 2.0లో భారత్ – అమెరికా మధ్య సంబంధాలు ఎలా ఉండబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.అవును... అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ప్రమణస్వీకారం చేయబోతున్నారు! ఈ ఎన్నికల్లో ప్రధానంగా "అమెరికా ఫస్ట్" సూత్రాలపై దృష్టి సారించి, యూఎస్ విదేశాంగ విధానాన్ని పునరుద్దరించాలని భావిస్తున్నట్లు ట్రంప్ ఇప్పటికే స్పష్టంగా చెప్పారు. అయితే.. గతంలో మొదటిసారి ప్రెసిడెంట్ అయినప్పుడు ట్రంప్.. మోడీతో స్నేహపూర్వక బంధాన్ని కొనసాగించారు.ఇందులో భాగంగా... ఇద్దరూ కలిసి "హైడీ మోడీ", "నమస్తే ట్రంప్" వంటి భారీ కారక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఆ సమయంలో ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు మరింత బలపడినట్లుగా చెబుతారు. ఈ సమయంలో ట్రంప్ రెండోసారి ప్రెసిడెంట్ అయితే.. వాణిజ్యం, మిలటరీ సహకారం, వలసలు, దౌత్యం వంటి అంశాలు మరింత బలపడే అవకాశాలతో పాటు కొన్ని సవాళ్లను కలిగి అంటున్నారు! వాస్తవానికి ట్రంప్ తన మొదటి పదవీ కాలంలో పారిస్ వాతావరణ ఒప్పందం, ఇరాన్ అణు ఒప్పందంతో పాటు పలు కీలక అంతర్జాతీయ ఒప్పందాల నుంచి అమెరికా నిష్క్రమించేలా చేశారు. దీంతో.. రెండో టర్మ్ లో ఇటువంటి విధానాలు భారత్ సహా సంప్రదాయ యూఎస్ పొత్తులు, ఒప్పందాలకు అంతరాయం కలిగించొచ్చని అంటున్నారు!ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా... ట్రంప్ పలు కీలక హామీలు ఇచ్చారు. 2019లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భారత్ ను "సుంకాల రాజు" అంటూ వ్యాఖ్యానించిన ట్రంప్... మరోసారి ఈ విషయంలో భారత్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందంటూ అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హార్లే-డేవిడ్ సన్ దిగుమతి పన్నులను ఉదహరిస్తూ.. భారతదేశం నుంచి ఎదురవుతున్న సుంకాలు 150 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. తన ఉద్దేశ్యంలో చైనా కంటే చాలా రకాలుగా భారత్ ఎక్కువ వసూలు చేస్తుందని.. కాకపోతే చిరునవ్వుతో చేస్తుందని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా... తాను అధ్యక్ష ఎనికల్లో గెలిస్తే... భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై సుంకాల భారం పెంచుతామని ట్రంప్ ప్రకటించారు. అమెరికాను మళ్లీ సుసంపన్నంగా మార్చడమే తన లక్ష్యమని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో చెప్పిన మాటలకు ట్రంప్ కట్టుబడి ఉంటే... సుంకాల భారం భారత్ కు తప్పకపోవచ్చని అంటున్నారు.ఇక ఇమ్మిగ్రేషన్ విషయానికొస్తే... గతంలో ట్రంప్ పాలనలో ముఖ్యంగా హెచ్1-బీ వీసా ప్రోగ్రాంపై నిర్బంధ వైఖరిని అవలంభించిన పరిస్థితి. దీంతో... భారతీయ నిపుణులపై ఇది తీవ్ర ప్రభావం చూపించింది. భారతీయ ఐటీ నిపుణులకు అది సవాళ్లను సృష్టించింది. ఈ సమయంలో... ట్రంప్ మరోసారి అలాంటి ఆలోచనలు చేస్తే కొత్త కష్టాలు తప్పవని అంటున్నారు.ఇదే సమయంలో... మిలటరీ సంబంధాల విషయంలో ట్రంప్ గెలుపు పాజిటివ్ ఫలితాలను ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. గత కొన్నేళ్లుగా భారత్-అమెరికా మధ్య సంబంధాలు బలపడటంలో రక్షణ, సైనిక సహకారం కీలక భూమిక పోషిస్తోంది. ఈ సమయంలో ట్రంప్ వచ్చినా కూడా భారత్ – అమెరికా సైనిక సహకరాన్ని పెంపొందించే అవకాశం ఉందని అంటున్నారు.ఇదే సమయంలో... ఉగ్రవాదాన్ని నిరోధించే విషయంలోనూ ట్రంప్ విధానం భారతదేశ భద్రతా లక్ష్యాలకు అనుగుణంగా ఉండోచ్చని అంటున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 38 మంది వ్యక్తులుకు జరిమానా విధించిన న్యాయ మూర్తులు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో పలు ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఈ నెల 1వ తేదిన 1వ, 5వ, ట్రాఫిక్ పోలీసులు మొత్తం 38 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను గుర్తించి సంబంధిత కోర్ట్ లలో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తులు ఆర్.వి.శర్మ , లెనిన్ బాబు 38 మందిలో 8 మందికి ఒకొక్కరికి 7 రోజుల చొప్పున జైలు శిక్ష, 2 (ఇద్దరికీ) ఒకొక్కరికి 15,000/- చొప్పున జరిమానా మిగిలిన 28 మందికి ఒకొక్కరికి 10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు హెచ్చరించారు.

## నోడల్ ఆఫీసర్ కి వినతిపత్రం అందించిన 104 సిబ్బంది



**పుట్టపర్తి:నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీసత్యసాయి జిల్లాలో ఉన్నటు వంటి 104 సిబ్బంది, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ కి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, కుటుంబాలను గడపడానికి కష్టంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 104 సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, 104 డ్రైవర్ నరేష్, డి.ఇ.ఓ లక్షిపతి, అబ్దుల్ నరసింహులు, బాబా, కుమార్, అక్కులప్ప పాల్గొన్నారు.

### లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్ హెచ్ ఎమ్ ఎస్) పోస్టర్, ఆవిష్కరించి

## ప్రచార రథంను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు సొంత కారణాలతో/పనులతో తమ తమ ఇళ్ళకు తాళం వేసి ఇతర ఊళ్లకు వెళుతుంటారు. ఇదే అదునుగా చేసుకుని దొంగలు తాళం వేసి వున్న ఇళ్ళను గమనించి ఆ ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతుంటారు. దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో పోలీస్ వారు నేరస్తులను దొంగతనం చేయు సమయంలోనే వారిని అక్కడిక్కడే పట్టుకునేందుకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ రూపొందించడం జరిగింది. ఈ "లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం" ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాళం వేసిన ఇళ్లల్లో ఏ మాత్రం అలికిడి జరిగినా వెంటనే కంట్రోల్ రూంకు మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరి వెంటనే పోలీసులు అక్కడకు చేరుకొని నేరం జరుగకుండా నియంత్రించడం జరుగుతుంది. ఈ ఎల్ హెచ్ ఎమ్ ఎస్ సేవలు ఎన్.టి.ఆర్. జిల్లా ప్రజలు విస్తృతంగా సద్వినియోగం చేసుకునేలా చేసి, నేరాలకు అడ్డుకట్ట వేసేలా తీసుకునే చర్యలలో బాగంగా ప్రజలలో అవగాహన కల్పించడానికి బుధవారం ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయములో పోలీస్ కమిషనర్ శ్రీ రాజశేఖర బాబు %ఖూ% గారి చేతుల మీదుగా క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర్ రెడ్డి, క్రైమ్ ఏ.డి.సి.పి. రాజారావు, ఇతర అధికారుల సమక్షంలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ యొక్క పోస్టర్ ను ఆవిష్కరించి, ప్రచార రథంను ప్రారంభించారు. ఎల్ హెచ్ ఎమ్ ఎస్ సేవలు వినియోగించుకునేందుకు ప్రజలు తమ ఆండ్రాయిడ్ మొబైల్ లోని గూగుల్ ప్లే స్టోర్ నుండి "లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం" యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని తమ వివరాలతో రిజిస్టర్ అవ్వాలి. ఎప్పుడైనా ఇళ్ళకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో ఎల్ హెచ్ ఎమ్ ఎస్ యాప్ లో పోలీసు వాచ్ రిక్వెస్ట్ ను ఎంపిక చేసుకోవాలి. ఏ రోజు ఏ సమయంలో ఇంటి నుండి ఊరికి వెళ్లనున్నారు, తిరిగి ఎప్పుడు వస్తారో అనే వివరాలను అందులో పూరించి సందేశం (మెసేజ్) పంపాలి. లేదా సెల్ నెంబర్ 9440906878 కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలన్నారు. అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలోని కంట్రోల్ రూంకు సందేశం చేరుతుంది. కంట్రోల్ రూంవారు సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వడం జరుగుతుంది. సంబంధిత పోలీస్ వారు వచ్చి ఇంటర్నెట్ అనుసంధానిత ప్రోటోకాల్ బేస్ట్ (ఐ.పి.) వై-పై కెమెరాలను సదరు ఇంట్లో ఉచితంగా అమర్చడం జరుగుతుంది. ఎల్ హెచ్ ఎమ్ ఎస్ ద్వారా ఏర్పాటు చేసిన పోలీసు నిఘా కెమెరాలు ఆ ఇంట్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు ఉన్నా వెంటనే పోలీసు నిఘా కెమెరాలు కదలికలను గుర్తించి కంట్రోల్ రూం నందు అలారం మోగుతుంది. తద్వారా పోలీసులు ఆ ఇంటికి చేరుకుని దొంగలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునే వీలు అవుతుంది. మీ ఆండ్రాయిడ్ ఫోన్ల లో ఈ లింక్ ద్వారా ఎల్ హెచ్ ఎమ్ ఎస్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు .https://play.google .com/store /apps/details?idRcom.msm.lhmsappoliceఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ రాజ శేఖర బాబు మాట్లాడుతూ .... మీ ఇంటి యొక్క భద్రత కొరకు వెంటనే ఎల్ హెచ్ ఎమ్ ఎస్ యాప్ ను పైన తెలిపిన లింక్ ద్వారా లేదా గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని, పోలీసు నిఘా కెమెరాల కొరకు యాప్ ద్వారా రిక్వెస్ట్ పంపాలని పోలీసు వారు మీ ఇంటి వద్దకు వచ్చి ఎల్ హెచ్ ఎమ్ ఎస్ కెమెరాలను ఉచితంగా అమర్చుతారని సి పి వివరించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా మీ ఇంటిలోనికి ప్రవేశిస్తే కంట్రోల్ రూమ్ లోని అలారం మ్రోగుతుంది, వారు వెంటనే దగ్గరలోని పోలీసు వారికి సమాచారం అందించి మీ ఇంట్లో ప్రవేశించిన వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. కావున ప్రజలు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం యాప్ సేవలను విరివిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధం

**ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గరికిముక్కు సుబ్బయ్య,ప్రధాన కార్యదర్శి గొటుకుల జాషువా**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దళిత క్రైస్తవులకు ఎస్ సి రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఎస్ సి, ఎస్ టి హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు గరకముక్కు సుబ్బయ్య, గోటుకుల జాషువా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా రెవెన్యు అధికారి మన్నం లక్ష్మీనరసింహంను ఈ అంశం పై కలిసి బుదవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1950 అధ్యక్ష ప్రకటన మూడవ వివరణలో హిందూమతంలోని వివిధ తెగలకు చెందిన శతాబ్దాలుగా సామాజిక వివక్షతకు అంటరానితనానికి అవమానాలకు గురైన వారిని ఎస్సీలుగా పరిగణించబడతారని స్పష్టంగా ఉందన్నారు. దళిత క్రైస్తవులను షెడ్యూల్ కులాలలో చేరిస్తే దాని పరిణామం దళిత హిందూ సమాజం పై తీవ్ర ప్రభావం చూపుతుందని వారి అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని వివరించారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయ రంగాలలో ఎస్సీలు పూర్తిగా వెనుకబడిపోతారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన దీర్ఘకాల పోరాట ఫలితం వృధా అవుతుందని వెల్లడించారు. మతం మార్చుకున్న క్రైస్తవులకు రిజర్వేషన్ల సౌకర్యం కల్పించడానికి వీలులేదని అనేక సందర్భాలలో ఉన్నత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టంగా తీర్పులు ఇచ్చాయని తెలియజేశారు. షెడ్యూల్ కులాలలో కూడా చాలామంది మతం మార్చుకొని రిజర్వేషన్ పొందుతున్నారు. అలాంటి వారి వల్ల నిజమైన లబ్ధిదారులు రాజ్యాంగ ఫలాలు పొందలేకపోతున్నారు. మతం మార్చుకున్న వారిని ఎస్సీ కుల జాబితా నుండి తొలగించాలని నిజమైన ఎస్సీ కులాల వారికే ప్రయోజనాలు అందేటట్లు చూడాలన్నారు.క్రైస్తవ మతం మారిన కొంతమంది ఎస్సీలు క్రైస్తవ మత పెద్దల ప్రోత్సాహంతో ఎస్సీ కుల దూషణ చట్టాన్ని ఉపయోగించి ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ యాక్టు కేసులు పెడుతూ యాక్టును దుర్వినియోగం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా రెవెన్యు అధికారికి వినతిపత్రంలో వారు పేర్కొన్నారు.రెవెన్యు అధికారిని కలసిన వారిలో వేదిక విజయవాడ మహా నగర్ అధ్యక్షులు చింతల లక్ష్మయ్య, కట్టా దేవరాజు ,ఎన్ శ్రీనివాసరావు రాజేశ్వరరావు, రామారావు, సదాశివరావు, తదితరులు వున్నారు.

## విద్యా వ్యవస్థను అన్ని రకాలుగా బలోపేతం చేద్దాం

**● విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేటితరం విద్యార్థుల ఆలోచన విధానానికి అనుగుణంగా సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతూ విద్యను అందించడం ద్వారా విద్యా వ్యవస్థను అన్ని రకాలుగా బలోపేతం చేయవచ్చని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. కేబీఎన్ కళాశాల 60వ వార్షికోత్సవ వేడుకలను కళాశాల ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేబీఎన్ కళాశాల ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును మార్చిందన్నారు. వేలాది మంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దిన కేబీఎన్ కళాశాల 60వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొనడం సంతోషాన్నిచ్చిందన్నారు. కళాశాల అభివృద్ధికి, అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసి , అధ్యాపకుల, సిబ్బంది, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యా సంస్థలు రాజకీయాలకతీతంగా ఉంటూ సేవలను అందించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అధ్యాపకులు కూడా మారుతూ భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. పేద విద్యార్థులకు సహకారం అందిస్తూ, కుల,మత వర్గ బేధాలు లేకుండా అధ్యాపకులందరూ సమిష్టిగా విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. పశ్చిమ లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఎంప్లాయిమెంట్, ఎంట్రప్రెన్యూర్ షిప్, ఎడ్యుకేషన్ అనే నూతన కార్యక్రమాన్ని విజయదీపం, పేరిట ప్రారంభించామన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ, హార్డ్ వర్క్ తోపాటు స్మార్ట్ వర్క్ చేయడం అలవర్చుకోవాలన్నారు. 60 ఏళ్లుగా దేదీప్యమానంగా వెలుగుతూ కళాశాల అభివృద్ధిని తమ భుజస్కందాలపై మోస్తున్న ఎస్ కే పి వి హిందూ హై స్కూల్ కమిటీ జనరల్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య, తూనిగుంట్ల శ్రీనివాస్, మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రిన్సిపల్ వి నారాయణరావులను అభినందించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి నారాయణ రావు మాట్లాడుతూ 12,000 వేల మంది విద్యార్థినీ విద్యార్థులతో 300 మంది సిబ్బందితో కేబీఎన్ కళాశాల దేదీప్యమానంగా వెలుగుతోందన్నారు. ఆరు దశాబ్దాలుగా కేబీఎన్ కళాశాల అంచలంచెలుగా ఎదుగుతూ ఎన్నో వేల మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న కమిటీ పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ కే పి వి హిందూ హై స్కూల్ అధ్యక్షులు టి శేషయ్య,కరస్పాండెంట్ గోపి శెట్టి మల్లయ్య, సెక్రటరీ తూని గుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ యు ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ ఎం వెంకటేశ్వరరావు , అన్నం రామకృష్ణారావు, ఏపీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తపల్లి సుబ్బారాయుడు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు హాజరై వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



## విద్యార్థి మృతి.. మంత్రి సవిత దిగ్భ్రాంతి

**పెనుకొండ: నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**పెనుకొండ మండలం గుట్టూరు కనుమ వద్ద బుధవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి పట్ల మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాయి భవితకు సంతాపం తెలిపారు. సాయి భవిత తండ్రి రొద్దం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఈటిగా పనిచేస్తున్నారు. రమేష్ తీవ్రంగా గాయపడగా వెంటనే కోలుకోవాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.

## దాడి మురళి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్స్ నమోదు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పంజా సెంటర్ డి ఎ ఆర్ టవర్స్ వద్ద టిడిపి యువ నాయకులు దాడి మురళి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్స్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పట్టభద్రుల ఓటు నమోదు కేంద్రాన్ని సందర్శించి, ఓటు నమోదు ఫారాలు బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, కార్పొరేటర్ బుల్ల విజయ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బోగవల్లి శ్రీధర్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దాడీ జగన్, టిడిపి యువ నాయకులు దాడి మురళి ,డొక్కు దినేష్ కుమార్, టిడిపి నాయకులు వీర్ల వాసు, పోతిన గణేష్, గంగాధర్ రావు,కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పురుగులు తెగుళ్ళ నివారణ పై రైతులకు అవగాహన






**చేజర్ల నవంబరు 06 (వార్తాప్రభ)** మండలంలోని వావిలేరు పాదేరు గ్రామ రైతు సేవ కేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి శశిధర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు సబ్ డివిజన్ ఏడిఏ శివ నాయక్ పాల్గొని రైతులకు వ్యవసాయంలో మెలకువలు తెలియజేశారు. విత్తనశుద్ధి ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం పురుగులు తెగుళ్ల నివారణ చర్యలు తదితర అంశాలను రైతులకు వివరించారు.అలాగే పంటల బీమా గురించి తెలిపి క్రాఫ్ లోను తీసుకున్న వారికి బ్యాంకు వారు ప్రీమియం జమ చేసుకుంటారని లోను తీసుకోని రైతులు విడిగా పంటల వారీగా ప్రీమియం చెల్లించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వావిలేరు సర్పంచ్ రాంబాబు పాడేరు సర్పంచి వెంకటేశ్వర్లు వీఏఏలు సుజాత కౌసల్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తుల బాధితులకు సహకారం అందించడం బాధ్యతగా భావించాలి

**● విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ లోని వరద బాధితుల సహాయార్థం శాసనసభ్యులు సుజనా చౌదరి పిలుపుమేరకు సుజనా ఫౌండేషన్, రౌండ్ టేబుల్ ఇండియా, మరియు ఎస్బిఐ కార్డ్స్, దీపక్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బుధవారం సుమారు 1400 మందికి సరిపడా నిత్యవసర సరుకులను పశ్చిమ నియోజకవర్గ వరద బాధితులకు అందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి హాజరై ప్రకృతి విపత్తుల బాధితులకు తమ వంతు బాధ్యతగా (వరద బాధితులకు) సహాయ సహకారాలను అందిస్తున్నామన్నారు. వరదలు తగ్గినప్పటికీ సహాయ సహకారాలు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను అభినందించారు. అనంతరం బాధితులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నేత బొమ్మసాని సుబ్బారావు, కూటమి నాయకులు మైలవరపు కృష్ణ, లింగం శివప్రసాద్, బోమ్ము గోవింద లక్ష్మి, కొనికి కొండయ్య, పగడాల కృష్ణ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

## కాలువల్లో వ్యర్థాలు వేయకుండా చూసుకోండి

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో ని ప్రధాన సాగునీటి కాలువల్లో ఎటువంటి వ్యర్థాలు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం బోటుపైన బందరు కాలువ పర్యటించి, కాలువలో ఉన్న వ్యర్థాలను పరిశీలించారు. కాలువల్లో ఎటువంటి వ్యర్థాలు వేయకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, కాలువల్ని పరిశుభ్రంగా చూసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాలువల్లో గుర్రపుడెక్కలు పెరగకుండా,ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అధికారులను ఆదేశించారు.

# నాణ్యమైన మంచినీళ్లు సరఫరా- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**నగరంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన మంచినీటిని సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని హెడ్ వాటర్ వర్క్స్ ను తనిఖీ చేసి అక్కడ ఫిల్టర్ బెడ్లు క్లారిఫైయర్లు శుభ్రం చేస్తున్న బురద నీటిని శుభ్రం చేస్తున్న క్లారిఫైయర్లను పరిశీలించారు. రెండు హై స్పీడ్ సబ్మెర్సిబుల్ శివేజ్ పంపు లను విజయవాడ నుండి కొనుగోలు చేసి తెప్పించామని వాటి ద్వారా బురదను తొలగించే ఏర్పాట్లు చేశామని మున్సిపల్ కమిషనర్ బాపిరాజు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సోమవారం నగరంలోని భాస్కరపురం రాజుపేట గొడుగుపేట హౌసింగ్ కాలనీ లలోని ప్రజలు నగరంలో సరఫరా చేస్తున్న మంచినీటి లో మంచినీరు ధర్మ దుర్వాసన వస్తుందని రంగు మారిపోయిందని ఫిర్యాదు చేశారన్నారు ఆ వెంటనే నీటి ట్రీట్మెంట్ ప్లాంటును ఆడిట్ చేయించామని క్లారిఫై లొకేటర్ లో బురద ఉన్నట్లు కనపడిందని దానిని మొత్తం బయటకు తీసే ఏర్పాట్లను చేస్తున్నామన్నారు వచ్చే మూడు నాలుగు రోజుల్లో గా ఆ పనులు పూర్తవుతాయన్నారు నగరంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన మంచినీటిని సహస్ర



సరఫరా చేసేందుకు నగరపాలక సంస్థ జిల్లా యంత్రాంగం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. అంతకుమునుపు బైపాస్ రోడ్డు లో ఎస్ఎన్ గొల్లపల్లి- చల్లపల్లి మార్గంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజు నగరం నుండి 84 టన్నుల చెత్తను సేకరించి రెండు కాంపాక్టర్ల ద్వారా 18 టన్నుల చెత్తను గుంటూరు జిల్లాలోని కొండవీడు లో ఉన్న జిందాల్ పవర్ ప్లాంట్ కు పంపించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్కు వివరించారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ అసలు రోజుకు అంత చెత్త వస్తుందా మరలా ఒకసారి రోజువారి ఎంత చెత్త వస్తుందో సరిగా పరిశీలించి వివరాలు అందజేయాలని సూచించారు. ముఖ్యమంత్రి హామీ మేరకు చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దాల్సి ఉందని మొత్తం చెత్తను ఎప్పటికప్పుడు తరలించేందుకు మరమ్మతులు చేయక మూలనబడి ఉన్న ఇంకొక కాంపాక్టర్కు వెంటనే మరమ్మతులు చేయించి దాని ద్వారా మరో 9 టన్నుల చెత్తను గుంటూరు జిల్లాకు పంపించాలన్నారు. అదనంగా మరో కొత్త కాంపాక్టర్ ను కూడా కొనుగోలు చేసి దాని ద్వారా కూడా మరో 9 టన్నుల చెత్తను గుంటూరు జిల్లాకు పంపించి నగరంలో చెత్త లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ కమిషనర్ కు సూచించారు. కొత్తగా డంపింగ్ యార్డ్ కోసం కృష్ణ విశ్వవిద్యాలయంకు రెండు కిలోమీటర్ల దూరంలో కేటాయించిన 13.40 ఎకరాల స్థలాన్ని వినియోగంలోకి తేవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మునిసిపల్ ఇంజనీరు చంద్రశేఖర్, డి ఈ కుబియా నాయక్, ఏఈ తేజశ్రీ, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి భక్తి గీతాలు సీడీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



**జగ్గయ్యపేట నవంబర్ 6 (వార్తప్రభ)**ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిపై కైకలూరుకి చెందిన విద్యాంజలి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపాల్, విద్యావేత్త, ఆంగ్ల ఉపన్యాసకులు సయ్యద్ జమీల్ అహ్మద్ స్వయంగా రచించి గానం చేసిన భక్తి గీతాల సీడీని బుధవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతయ్య భక్తి గీతాల ను విని అమ్మవారి వైభవాన్ని, ప్రాశస్త్యాన్నిచక్కటి సాహిత్యంతో కళ్ళకు కట్టినట్లు పాటలను రక్తి కట్టించారని రచయిత అహ్మద్ ధన్యజీవి అని కొనియాడారు. ముస్లిం మతానికి చెంది కూడా అమ్మవారిపై భక్తితో ఆమె జీవిత చరిత్రను చదివి గేయాలను రాయటం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులు అహ్మద్ కు ఉంటాయని అభినందిస్తూ సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు గెల్లా వైకుంఠేశ్వర రావు, నియోజకవర్గ ఏపిఎంపిఏ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ధర్మకర్త, జెఆర్సి విద్యాసంస్థల కార్యదర్శి పెనుగొండ రాజీవ్, కైకలూరు టిడిపి నేతలు పైడిమర్రి మాల్యాద్రి, రచయిత జమీల్ అహ్మద్, వెంకటస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఏజెంట్ల ధర్నా




**జగ్గయ్యపేట నవంబర్ 6 (వార్తప్రభ)**ఎల్ ఐ సి కార్యాలయం ఎదుట లియాపి ఆధ్వర్యంలో ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఏజెంట్లకు కమిషన్ పాత పద్ధతిలోనే ఉంచాలని పాలసీ దారులు చెల్లించే ప్రీమియంపై జిఎస్టి ఎత్తివేయాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించారు.

# పార్టీ పటిష్టతకు మరింత కృషి

### ● వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

**విజయవాడ, నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా.. భుజాన ఎత్తుకున్న జెండాను దింపకుండా పాటుపడుతున్న ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 29వ డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త సగర్వంగా చెప్పుకునేలా జగనన్న ఐదేళ్ల పరిపాలన కొనసాగించారని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పేర్కొన్నారు. ముఖ్యంగా డివిజన్లో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టామని.. ఆర్.యు.బి. నిర్మాణంతో ప్రజల దశాబ్దాల కల నెరవేర్చామన్నారు. రూ.1.15 కోట్లతో కొబ్బరితోట నుంచి శివాలయం వంతెన వరకు సీసీ రహదారి, ఇందిరాకాలనీ రామాలయం రోడ్డు, తోట కేదారేశ్వరరావు వీధి రోడ్డు, ముదిరాజ్ కళ్యాణమండపం రోడ్డు, నేతాజీ రోడ్డు, ములక్కాయల వీధి, కొబ్బరితోటలలో రోడ్లు వేసినట్లు చెప్పారు. రూ. 15.35 లక్షలతో నూతన శానిటరీ కార్యాలయం, రూ. 42 లక్షలతో వంగవీటి మోహనరంగా కర్మల భవన్, లెక్చరర్స్ కాలనీలో రూ. 17 లక్షలతో ఓపెన్ జిమ్, పార్కు ప్రారంభించుకున్నట్లు చెప్పారు. అలాగే వెంకటేశ్వర కోఆపరేటివ్ సొసైటీ పరిధిలో బావి రోడ్డు, తుంగం కోటేశ్వరరావు రోడ్డు, హనుమంతరావు రోడ్డులోని ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. కానీ ఈ ప్రభుత్వంలో పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయని మల్లాది విష్ణు అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలోనూ ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని.. కేవలం 5



నెలల కాలంలోనే అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చారన్నారు. సూపర్ సిక్స్ అంటూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వంపై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు కూటమి నేతలు అసత్య ఆరోపణలు, దాడులే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని.. వారికి ఎదురొడ్డి పోరాడేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఉరకలెత్తే ఉత్సాహంతో ముందుకు సాగి.. ప్రజల పక్షాన పోరాడదామన్నారు. కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా.. పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా కల్పించారు. సమావేశంలో నాయకులు కంభం కొండలరావు, ఎస్.కె.బాబు, అక్బర్, యరగొర్ల శ్రీరాములు, జాక్సన్, దాసం రామరాజు, జి.వాసు, సన్యాసి రాజు, జయలక్ష్మి, దేవినేని సుధాకర్, నాగు తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ హుండీల లెక్కింపు

## 15 రోజులకు రూ 2 కోట్ల83 లక్షల 53 వేల 460 లు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి పై బుధవారం హుండీ లెక్కింపు జరిగింది. 15 రోజులకు రూ. 2,83,53 ,460 /- లు,ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. కానుకల రూపములో బంగారం 431 గ్రాములు, వెండి: 6 కేజీల 450 గ్రాములు,భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు.విదేశీ కరెన్సీ...యు ఎస్ ఏ - 324 డాలర్లు, యు ఏ ఈ - 25 దిర్హామ్స్,ఇండోనేషియా - 30000 రూపాయలు,యూరప్ - 10 యూరోలు,ఒమన్ - 1



రియాళ్, 400 బైంసాలు ,కేనెడా - 40 డాలర్లు,సౌదీ - 6 రియాల్స్,కేనేడా - 220 డాలర్లు, ఇంగ్లాండ్ - 30 డాలర్లు, ఆస్ట్రేలియా - 25 డాలర్లు,కతార్ 144 రియాల్స్, హుండీ లెక్కింపు లో వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డీప్యూటీ ఈవో రత్న రాజు , దేవాదాయ శాఖ అధికారులు, ఏ ఈ ఓ లు మరియు ఆలయ సిబ్బంది, ఎస్ పి ఎఫ్ మరియు వన్-టౌన్ పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆన్ లైన్ లో ఈ - హుండీ ద్వారా రూ.89,633/-లు భక్తులు చెల్లించుకున్నారని ఆలయ ఈ ఓ తెలిపారు.

## ప్రయత్నిద్దాం!!




పెంచుదాం! పెంచుదాం!!
పుడమిలోన తరువులు
పంచుదాం! పంచుదాం!!
స్వచ్ఛమైన గాలులు
నాటుదాం! నాటుదాం!!
జగమంతా మొక్కలు
చూపుదాం! చూపుదాం!!
పచ్చదనం సొగసులు
తరుముదాం!తరుముదాం!!
కాలుష్యం మహిలో
తలద్దాం! తలద్దాం!!
భగవంతుని మదిలో
చాటుదాం! చాటుదాం!!
మానవత్వం భువిని
కలుపుదాం! కలుపుదాం!!
రెండు మదులు ఘనమని
వాడుదాం! వాడుదాం!!
శుభ్రమైన దుస్తులు
మానుదాం! మానుదాం!!
నీచమైన గుణములు
కోరుదాం! కోరుదాం!!
జనులందరి క్షేమము
పాడుదాం! పాడుదాం!!
దేశభక్తి గీతము
నవ్వుదాం! నవ్వుదాం!!
వెలిగేలా ముఖములు
శ్రమిద్దాం! శ్రమిద్దాం!!
దొరుకు వరకు ఫలితాలు
చేరుదాం! చేరుదాం!!
ఘన విజయ తీరాలు
తెరుద్దాం! తెరుద్దాం!!
మన హృదయ ద్వారాలు

**-గద్వాల సోమన్న,**
9966414580

## బెంజ్ సర్కిల్ వద్ద గల గ్రీనరీ పనులను వేగవంతం చేయండి

**కాటాను ఒక నెలలో అందుబాటులోకి తీసుకురండి అధికారులను ఆదేశించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బెంజ్ సర్కిల్ వద్దగల ఫ్లైఓవర్ కింద జరుగుతున్న సుంద రీకరణ పనులను వేగవం తం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని విజయ వాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఆటోనగర్, బెంజ్ సర్కిల్ తదితర ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే బెంజ్ సర్కిల్ ప్రాంతంలో ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు జరగాలని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు.ఆటోనగర్ గార్బేజి ట్రాన్స్ఫర్ లో కాటా ను ఒక నెలలోపు పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించిరు. ఆటోనగర్ లో ఉన్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ను పరిశుభ్రంగా ఉంచాలని, కాటాను ఒక నెలలో అందుబాటులోకి తీసుకురావాలని, పరిరక్షణ కొరకు రైలింగ్స్ను, గోడను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి. సత్యకుమారి, ఇతర శానిటరీ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో స్వల్ప దానానికి అసంఖ్యాక ఫలితం

### తాత్వికులు శివశ్రీ చిట్టా లక్ష్మి నరసింహా శాస్త్రి



**జగ్గయ్యపేట నవంబర్ 6 (వార్తప్రభ)**పట్టణంలో అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానం లో బుధవారం అయ్యప్ప దీక్షా స్వాములకు ( మాలదారులకు) సద్దిని తాత్వికులు , శ్రీ గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు, శివశ్రీ చిట్టా లక్ష్మి నరసింహా శాస్త్రి జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రముఖులు,యువ నాయకులు శ్రీరాం చినబాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ చిట్టా లక్ష్మి నరసింహా శాస్త్రి మాట్లాడుతూ కార్తీక మాసం లో ఏ స్వల్ప దానం చేసిన అసంఖ్యాకమైన ఫలితాన్ని ఇస్తుందని, అయ్యప్ప దీక్షా స్వాములకు సద్ది ఏర్పాటు చేయటం ఎన్నో రెట్ల పుణ్యాన్ని ప్రసాదిస్తుందని అన్నారు. ఈ మహా యజ్ఞంలో భాగస్వాముల య్యే దాతలందరూ భగవంతునికి ప్రీతి పాత్రులవుతారని ఆశీస్సులు అందించారు. తొలుత లక్ష్మి నర సింహ శాస్త్రి దేవస్థానంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి, గణపతి సుబ్రహ్మణ్య, మాలికపురతమ్మ అమ్మ వారికి పూజలు నిర్వహిం చారు. తొలి రోజు దాత చింతా వెంకట శేషానందం, చింతా నాగేశ్వరరావు, పంతంగి వెంక టేశ్వరరావు చౌడవరపు మల్లి కార్జునరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కొత్త మాసు రామారావు, రెవెన్యూ అధికారి ఏలూరి రాంబాబు, కౌన్సిలర్ కంచేటి గీతారాణి, బీసీ నాయకులు దేవ రకొండ శ్రీనివాసరావు, దేవస్థానం కమిటీ సభ్యులు అయ్యప్ప దీక్షా గురు స్వాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు తాత్వికులు లక్ష్మి నరసింహా శాస్త్రి కి ఘన స్వాగతం పలికి, తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు కృతజ్ఞత పూర్వకంగా సత్కరించారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం

### ● ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**జగ్గయ్యపేట నవంబర్ 6 (వార్తప్రభ)**పట్టణం ఆర్టీసీ కాలనీ కు చెందిన కొత్తా నాగరాజు కుమారుడు కొత్తా భవదీప్ వరదల సమయంలో వైరస్ కారణంగా కాల్లు ఇన్ఫెక్షన్ అవడంతో వారు శ్రీరాం తాతయ్య ని ఆశ్రయించగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి వెనువెంటనే 10 లక్షలు మంజూరు చేయించడం జరిగింది. ఆ సమయంలో కుమారుడి వైద్య నిమిత్తం ఎ1ంతైనా సరే ప్రభుత్వం ద్వారా నేను చేయిస్తానని మాట ఇచ్చి భరోసా ఇవ్వటం జరిగింది. అనంతరం వారికి అంకుర హాస్పిటల్ లోనే వైద్యం చేయడం జరుగుతుంది. కానీ వైద్య ఖర్చుల నిమిత్తం మరల రెండవసారి డబ్బులు అవసరం వారు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని ఆశ్రయించగా ఎమ్మెల్యే నాగరాజు ని తీసుకొని వెళ్లి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి తో మాట్లాడి వారు చాలా పేద కుటుంబానికి చెందిన వారని వారికి ఇప్పుడు ఎల్వోసి మంజూరు చేస్తేనే కుమారుడు వైద్యం చేయించుకొని సురక్షితంగా ఉంటారని చెప్పి సాధ్యంకానీ దానిని ముఖ్యమంత్రి ని ఒప్పించి మంగళవారం రెండవ ఎల్ వో సి 5,00,000 మంజూరు చేయించి ఆ యొక్క పత్రాలను అంకుర హాస్పిటల్ నందు కొత్తా నాగరాజు దంపతులకు ఇవ్వడం జరిగినద. తనపై సహృదయంతో రెండవ ఎల్వోసీ చేయించినటువంటి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కొత్తా నాగరాజు చాలా కృతజ్ఞత లు తెలిపారు.

## కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం




**కలువాయి నవంబరు 06 (వార్తాప్రభ)** మండలంలో బీజేపీ పార్టీ ఆఫీస్ నందు బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జి ఎస్ ఎస్ ఆర్ నాయుడు కలువాయి మండల బీజేపీ కార్యకర్తలకు క్రియశీల సభ్యత్వం ఇవ్వడం జరిగింది.ఆయన మాట్లాడుతూ బిజెపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.అలాగే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు మండల నాయకులకు అండగా ఉంటూ వారి చేపట్టే కార్యక్రమాలకు తోడుగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలువాయి మండల బీజేపీ నాయకులు దండు పెంచలయ్య మల్లిఖార్జున మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు ఏజీపీ రత్నకు సత్కారం



**జగ్గయ్యపేట నవంబర్ 6 (వార్తప్రభ)**ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఏ.జి.పి గా నియమితులైన బుదవాడ గ్రామానికి చెందిన మూడవత్ రత్న ను బుధవారం జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ టి ఎల్ నరసింహారావు తన ఆఫీసు నందు శాలువా తో సత్కరించారు అభినందనలు తెలిపారు. గ్రామస్థాయి నుండి హైకోర్టు ఏజీపీగా నియమితులవడం మన ప్రాంతానికి గర్వకారణమని రత్న మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెట్టెల వీరాంజనేయులు కుందెన శ్రీనివాసరావు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ సభ్యులు నిరసన కార్యక్రమం.




**జగ్గయ్యపేట నవంబర్ 6 (వార్తప్రభ)**పట్టణంలోని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందర్ రావు ఆధ్వర్యంలో నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు, సబ్ కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్న నంద్రు శ్రీరామమూర్తి పై నందిగామ పోలీసులు అక్రమంగా కేసు నమోదును ఖండిస్తూ న్యాయవాదులు విధులకు బహిష్కరించారు. ఈ సందర్భంగా అన్నెపాగ సుందర్ రావు మాట్లాడుతూ నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు నంద్రు శ్రీరామమూర్తి చేసిన తప్పులు ఏమిటని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి వాక్కు స్వాతంత్రం హక్కు, స్వేచ్ఛ స్వాతంత్రం, పత్రిక స్వాతంత్రం, వ్యక్తి స్వాతంత్రం హక్కు ఉందని, తన హక్కుని బహిర్గతం చేశారని, ఇది తప్పుని పోలీసులు ఆయనపై పార్టీ రంగు పులిమి కేసు నమోదు చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దామాల సంతోష్, ట్రెజరర్ మెట్టేల వీరాంజనేయులు, సీనియర్ న్యాయవాదులు నరసరాజు, బసవరాజు, శ్రీనివాస గౌడ్, ధనుంజయుడు, న్యాయవాదులు పూల నాగరాజు, జే అశోక్ కుమార్, హనుమంతరావు, ఆర్ వి ప్రసాద్, మాతంగి నరేష్, కరిసే రత్నబాబు, అమ్ములు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణన్ని పార్కులలో కల్పించండి

**విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పార్కులలో ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ గదిలో ఉద్యానవనాలపై పార్క్ సూపర్వైజర్లతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కులలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని, నిరంతరం పార్క్ లో ఉన్న హరితాన్ని పర్యవేక్షిస్తుండాలని, పరిశుభ్రతలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, పార్కులో ఆట పరికరాలు ఏమైనా పాడైపోయినచో ఇంజనీరింగ్ సిబ్బందితో సమన్వయంతో పార్కులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ప్రజలు పార్కులలో గడిపే ఆ సమయాన్ని ఆనందకరంగా గడిపేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత పార్క్ సూపర్వైజర్ దేనని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, పార్క్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం..!

● వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీధర్ చెరుకూరి.

( సి రాజా రెడ్డి)



**కడప, నవంబర్ 6 :** రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయ సహకారంతో, ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని.. వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఆయన.. కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జిల్లా ముఖ్య పాలనా అధికారిగా పదవీ బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో అక్షరాస్యతను పెంచడం, పేదరిక నిర్మూలన, ఉద్యోగ కల్పన..అనే మూడు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో.. కలెక్టర్ గా.. కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ముందుగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ఆర్డీవోలు కలెక్టర్ గారికి మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారుఅనంతరం పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని సెక్షన్ అధికారులు, సిబ్బంది, ప్రముఖులు, పాత్రికేయులు, తదితరులు జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛాలు, పూల మొక్కలు అందజేసి.. తమ అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ లో లెటెస్ట్ టెక్నాలజీ హిట్ బూత్ ఏర్పాటు కి కృషి - ఎంపి కేశినేని శివనాథ్

**ఎంపిని కలిసిన మోటార్ పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆటోమొబైల్ రంగంలో వున్న పెయింటర్స్ కి అండగా వుంటానని, వారి సమస్యలు పరిష్కరించటమే కాకుండా, పలు పెయింట్స్ కంపెనీలతో మాట్లాడి ఆటోనగర్ లో లెటెస్ట్ టెక్నాలజీ హిట్ బూత్ లు ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. ది ఆటో మొబైల్ టెక్నిషియన్ అసోసియేషన్ (ఎ.టి.ఎ) మాజీ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవాడ మోటార్ పెయింటర్స్ అసోసియేషన్, ది విజయవాడ మోటారు స్ప్రే పెయింటర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ను కలిశారు. వారి సమస్యలను ఎంపి కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏడాది లారీలు బ్రేక్ ఇన్స్పెక్షన్ కి వెళ్లినప్పుడు పెయింటింగ్ వేయించుకుని రావాలనే విధంగా నిబంధన తీసుకువస్తే...పెయింటర్స్ కి పనులు వుంటాయని తెలిపారు. పెయింటర్స్ అసోసియేషన్స్ నాయకులు సమస్యలపై ఎంపి కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆటోనగర్ కి పూర్వ వైభవం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మోటర్ పెయింటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.వీరచారి, చైర్మన్ కె.వెంకటకృష్ణ, సెక్రటరీ ఎస్.కె.ఖాజా, వైస్ ప్రెసిడెంట్ సురేష్, కోశాధికారి పగడాల సురేష్, ది విజయవాడ మోటారు స్ప్రే పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి.ఆంజనేయులు, సెక్రటరీ ఎస్.నారాయణ, ఎలక్ట్రికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొడూరు ఆంజనేయులు, సెక్రటరీ జాస్తి సురేష్ పాల్గొన్నారు.

# హెరాయిన్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్



**శేరిలింగంపల్లి, నవంబర్ 6 (వార్తాప్రభ):** ఐటి కారిడార్ గచ్చిబౌలిలోని నానక్ రామ్ గూడలో గుట్టు చప్పుడు కాకుండా ముగ్గురు వ్యక్తులు హెరాయిన్ విక్రయిస్తున్న ముఠాను రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 70 గ్రాముల హెరాయిన్ ను స్వాధీనం చేసుకున్నారు.ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు...ముగ్గురు నిందితులు పశ్చిమ బెంగాల్ కు చెందిన వారిగా గుర్తించారు. గతకొంత కాలంగా పశ్చిమ బెంగాల్ నుంచి నగరానికి హెరాయిన్ తెచ్చి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.



# 2000 దరఖాస్తులు నమోదు

**ఎమ్మార్వో లక్ష్మీ కళ్యాణి**

**విస్సన్నపేట నవంబర్ 6 (వార్తాప్రభ)** స్థానిక మండలంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ లో భాగంగా 2000 మంది దరఖాస్తు చేసుకున్నట్లు మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి తెలియజేశారు.

# టీటీడీ నూతన చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ నవంబర్ 6 (వార్త ప్రభ):** –తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలక మండలి అధ్యక్షుడిగా బి ఆర్ నాయుడు 17 మంది సభ్యులతో శ్రీవారి రంగనాయకుల మండపంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. టీటీడీ పాలకమండలి అధ్యక్షులు బొల్లినేని రాజగోపాల్ నాయుడు మరియు బోర్డులో సభ్యులైన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజులను నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుపతి జిల్లాను క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతాం - శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

**అంతర్జాతీయస్థాయిలో రాణించేలా క్రీడాకారులను ప్రోత్సహిస్తాం : జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి నవంబర్ 6 (వార్త ప్రభ):** క్రీడాంధ్రప్రదేశే లక్ష్యంగా దేశంలోనే అత్యుత్తమంగా స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, పాలసీల నిర్వహణను కూడా పక్కాప్రణాళికలతో అమలు చేస్తామని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. తిరుపతి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ని తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నర్సింహయాదవ్ తో కలిసి శాప్ చైర్మన్ గారు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబునాయుడు ఇటీవల ఆమోదించిన స్పోర్ట్స్ పాలసీకి సంబంధించిన అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. స్పోర్ట్స్ పాలసీలో భాగంగా తిరుపతి జిల్లాలో అమలు చేయనున్న విధానాలను వెల్లడించారు. తిరుపతి జిల్లాలో వరల్డ్ క్లాస్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి 32 ఎకరాలు అవసరమవుతుందని, స్థలాన్ని కేటాయించాల్సిందిగా శాప్ చైర్మన్ కలెక్టర్ ని కోరారు. అలాగే స్మార్ట్ సిటీ నిధులతో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో మరమ్మతులు, సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా శ్రీకాళహస్తిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ చుట్టూ ప్రహారీ నిర్మాణానికి చర్యలు, జిల్లాలో క్రీడారంగం అభివృద్ధికి సెస్ నిధులు, అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్ ని కోరారు.

# హైదరాబాద్ "స్పోర్ట్స్ మీట్"లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్!!

● మాజీ శాప్ అనుభవంతో కూడిన సూచనలు ● పల్లెలు, పట్టణాల నుంచి క్రీడా ఆణిముత్యాలను తయారు చేస్తాం ● క్రీడాకారుల ప్రతిభ వెతికి తీసేందుకే సీఎం కప్ ● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** బుధవారం హైదరాబాదులో నూతన క్రీడా విధానం, స్పోర్ట్స్ హబ్, సీఎం కప్ తదితర అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అనుభవంతో కూడిన సూచనలు చేసినారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ పల్లెలు, పట్టణాల నుంచి క్రీడా ఆణిముత్యాలను తయారు చేస్తాం అని అన్నారు. క్రీడాకారుల ప్రతిభ వెతికి తీసేందుకే సీఎం కప్ అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో తెలంగాణ రాష్ట్రంలోని క్రీడలకు వైభవం రాబోతున్నదిని, క్రీడాకారుల ప్రతిభకు తగిన గుర్తింపు రానున్నది అని అన్నారు. "ఒలంపిక్స్"లో పథకాలు సాధించే విధంగా తెలంగాణలో క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడానికి బహత్తర ప్రణాళికలు ప్రభుత్వం చేపట్టినదని తెలిపారు. సమీక్షా సమావేశంలో నాయకులు రంజన్, మహేష్ గౌడ్, జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు.

# నగరంలో ని గాంధీ హిల్ ను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

● విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి హామీ



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** మహాత్మా గాంధీ స్మారక చిహ్నంగా ఉన్న గాంధీ కొండను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) నగర ప్రజలకు హామీ ఇచ్చారు. గాంధీ హిల్ (ప్లానిటోరియం )నక్షత్ర ప్రదర్శనశాలను ఎమ్మెల్యే సుజనా చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా మూతపడిన ప్లానిటోరియం సుమారు రూ 82 లక్షలతో ఆధునికరించి తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అంతరిక్షం మరియు గ్రహ కదలికల గురించి అవగాహన కల్పించడంలో, మరియు సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన అనేక అంశాలను ప్లానిటోరియం అందిస్తుందన్నారు. త్వరలోనే విఎంసి అధికారులతో చర్చించి గాంధీ కొండ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రమేష్ కీర్తన, సీఎం హెచ్ ఓ ఇన్చార్జి సురేష్ బాబు, ఈ యి వెంకటేశ్వర రెడ్డి, టెక్నికల్ అడ్వైజర్ నారాయణమూర్తి కూటమి నేతలు అడ్డూరి శ్రీరామ్, బుల్లా విజయ్, అర్షద్, తదితరులు పాల్గొన్నారు



# ఆటోనగర్ లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ఏర్పాటు కి కృషి - ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ ఎంపి ని కలిసిన ఆటో మొబైల్ మెకానిక్స్**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆటోమొబైల్ రంగంలో మారిన సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యం పెంచుకునే విధంగా ఆటోనగర్ లో మూడు నాలుగు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఆటో మొబైల్ టెక్నిషియన్ అసోసియేషన్ (ఎ.టి.ఎ) మాజీ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ నాయకులు, కార్యకర్తలు, మెకానిక్స్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ను కలిశారు. మెకానిక్స్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆటో మొబైల్ రంగంలో మ్యాన్ పవర్ పెంచే విధంగా, వాహనాల తయారీలో వచ్చిన నూతన టెక్నాలజీకి తగ్గట్లు అప్ గ్రేడ్ అయ్యే విధంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేసి ట్రైయినింగ్ ఇప్పిస్తామని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. రాబోయే కాలంలో విజయవాడ ఆటోనగర్ కి పునర్వైభవం రానుందని చెప్పారు. మెకానిక్స్ అందరూ అందుకు తగ్గట్లుగా అప్ గ్రేడ్ కావాలని పిలుపునిచ్చారు. అశోక్ లైలాండ్, టాటామోటార్స్, భారత్ బెంజ్, మహీంద్ర వంటి కంపెనీలతో మాట్లాడి సిల్క్ డెవలప్ మెంట్ సెంటర్స్ లో ఆ కంపెనీ ప్రతినిధులతోనే శిక్షణ ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గంధం వెంకటేశ్వరరావు(కొండా)సెక్రటరీ షేక్ దస్తగిరి, కోశాధికారి మైలు రామ్మోహన్ రావు (రాము), ఎలక్ట్రికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొడూరు ఆంజనేయులు, సెక్రటరీ జాస్తి సురేష్ పాల్గొన్నారు.

# కొండమీద కొండూరులో పొలం పిలుస్తుంది



**అనుమసముద్రంపేట నవంబరు 06 (వార్తాప్రభ)** మండలంలోని కొండమీద కొండూరు కుప్పూరుపాడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పచ్చి శనగ పంటలో విత్తనశుద్ధి ఎరువుల యాజమాన్యం అంతర పంటలు అయిన ధనియాలు ఆవాలు ఎరపంట బంతి రక్షణ పంటలుగా జొన్న సాగు చేసుకున్నందు వలన శనగ పచ్చ పురుగును అరికట్టవచ్చని చెప్పారు.ఈ కార్య క్రమంలో రబీ సాగులో అనువైన వరి రకాలు కేఎన్ఎమ్-1638 ఆర్ఎన్ఆర్-15048 రకాలు నవంబర్ 15 నుంచి నారులు వేయాలని సూచించారు. నారుమడి యాజమాన్యం సమగ్ర సస్య రక్షణ పద్ధతులను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యతను ఏపిసిఎన్ఎఫ్ వెంకట లక్ష్మీ మండల ఇంచార్జ్ సుబ్బారాయుడు వివరించారు. నీమాస్త్రం తయారీ విధానాన్ని డెమాన్స్ట్రేషన్ చేసి వివరించడం జరిగింది.ఇది నారుమడిలో పిచికారి చేయడం వలన చీడ,పీడలను నివారించవచ్చని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిఎ సాయినాథ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి - మందమర్రి ఎస్సై

**మందమర్రి నవంబర్ 06, (వార్తాప్రభ)** గత కొంత కాలంగా ప్రాణహిత కాలనిలో కొంత మంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడి కాలనిలో చాలా న్యూసెన్స్ చేస్తున్నారు.కాలనీ లోని ప్రజల రక్షణ కోసం కాలనీ లో సీసీ కెమెరాల ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించుకున్నాం.ఈ కార్యక్రమం కొరకు ప్రాణహిత కాలనీ వెల్ఫేర్ సొసైటీ వారు అధ్యక్షులు. మంద వేణుగోపాల్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు మందమర్రి కలిసి పోలీస్ డిపార్ట్మెంట్ వారి సహాయం కావాలని. విన్నవించుకున్నారు.అలాగే అన్ని ప్రాంతాప్రజలు మీ మీ ఏరియాలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకున్నట్టు ఐతే సమాజం లో జరిగే నేరాలను నివారించుకోవచ్చు .కావున అందరూ కూడా మీ ప్రాంతం సీసీ కెమెరాలును ఏర్పాటు చేసుకోగలరు .

# అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

-శాసనసభ్యులు అరికాపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 6 (వార్తాప్రభ):** మియాపూర్ లోని శ్రీ చైతన్య పాఠశాల లో జరిగిన శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ బాయి జన్మదినం సందర్భంగా చైతన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ , దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లడ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంను శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ నాగేందర్ రావు,జీ.యం రవి కుమార్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పాల్గొని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ బాయి జన్మదినం సందర్భంగా మహా రక్త దానం శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని,ఇది శుభపరిణామం అని,అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసి, సర్టిఫికెట్లను అందజేశారు. స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని,మంచి స్పందన వచ్చినది అని,అన్ని దానంల కన్నా రక్తదానం గొప్పది అని,ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా తప్పనిసరిగా రక్తదానం చేయాలని,నిండు ప్రాణాలను కాపాడినవారు అవుతారు అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ఇతర ప్రాణాలు కాపాడిన దైవ సమానులు అవుతారు అని కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛంద గా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డీన్ లు సురేందర్ బాబు,శంకర్ రావు, శ్రీనివాస రావు,ఏ.జీ.యంలు రాంబాబు,హరి,మాధవ్,చంటి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ప్రసాద్, సందీప్ రెడ్డి,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ 21వ వార్షికోత్సవ వేడుకలు...



**కూకట్ పల్లి,నవంబర్6(వార్తాప్రభ):** వివేకానంద నగర్ రామకృష్ణ వీధిలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం 21వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ రోజా దేవి రంగారావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర రావు, చంద్రకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ అధ్యక్షులు గుండడి రవికుమార్ కాలనీ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు కార్యదర్శి రాంచంద్రరావు తాండవ కృష్ణ జి ప్రసాద్ ఎస్ శ్రీధర్ రావు సూర్యనారాయణ చంగల్ రెడ్డి వెంకటేశ్వరరావు సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ వంశీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో రవికుమార్ దంపతులు నిర్వహించారు. అనంతరము అన్న ప్రసాద కార్యక్రమము జనంపల్లి పురేందర్ రెడ్డి సునీత దంపతులు నిర్వహించారు.

# సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...




**కూకట్ పల్లి,నవంబర్6 (వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో సమగ్ర కుటుంబ సర్వేలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బుధవారం పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వార్డ్ ఆఫీస్ బాగ్ అమీర్ నుండి తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ విషయాలపై ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ మరియు సి ఓ పాపా గౌడ్ లతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగాకార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి గడప గడపకు వెళ్లి సుమారు 55 అంశాలకి వివరాలను సేకరించాలి కావున ఓపికతో సమగ్రంగా నిజాయితీతో తీసుకొని వాళ్లకి రాబోయే రోజుల్లో ఉపయోగపడే విధంగా చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ, సిఓ పాపయ్య గౌడ్, సర్వేలో పాల్గొనవలసిన వివిధ విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి - ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్ నవంబర్ 06 (వార్తాప్రభ)** విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో చెస్ క్రీడాకారుల సెలక్షన్స్ నిర్వహించారు ఇందులో దాదాపు 200 మంది క్రీడాకారులు వివిధ ప్రాంతాల నుండి పాల్గొనగా వారికి చెస్ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొంతమంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు

# ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, నవంబర్ 6 (వార్తాప్రభ) :** అమెరికా లో న్యూయార్క్ నందు జరుగుతున్న 79వ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన యువ ఎంపీలను సమితి ప్రతినిధులు ఆహ్వానిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జరగనున్న 79వ సమావేశాలకు భారతదేశం నుండి 9 మంది ఎంపీలను ఆహ్వానించగా, అందులో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు అవకాశం దక్కింది, అలాగే ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన మొట్టమొదటి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. గడిచిన ఎన్నికల్లో కాకినాడ నుండి భారీ మెజారిటీతో ఎన్నికైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దక్షిణ భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలలో పిన్న వయస్కుడు. ప్రతిష్టాత్మక ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనడం గర్వంగా ఉందని, సమావేశాల్లో పాల్గొంటున్న మేధావుల సూచనలు, సలహాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాజకీయంగా అన్ని విధాల ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరితగతిన ఎఫ్ఐఆర్ నమోదు చేయండి

● మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు



**ఉంగుటూరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఎస్సీ, ఎస్టీ కేసుల్లో త్వరితగతిన ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఉంగుటూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ యు.గోవింద్ ను మంగళవారం కలిసి పోలీస్ స్టేషన్లో పలు సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కేసుల విషయంలో వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితులకు పోలీస్ శాఖ పై నమ్మకం కలిగించాలని కోరారు. అలాగే మండలంలో గంజాయిని పూర్తిగా అరికట్టాలని, యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు గన్నవరం నియోజకవర్గం అధ్యక్షుడు సరిహద్దు ఆంథోని, నాయకులు సిరివెళ్ల చిట్టిబాబు, మరియు అమర్తల జీవన్, ధరణికోటసూర్య ప్రకాష్, కాశి నాగర్జున, పూసల వినయ్, పెనుమాక రాజేష్, నత్త రామశేషు, ఫకీర రత్నరాజు, కొత్త జోజి వరప్రసాద్, తుమ్మలపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సబ్ ఇన్స్పెక్టర్ నాయక్




**గిద్దలూరు, నవంబర్ 6 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ వ్యక్తిని పోలీస్ వాహనంలో గిద్దలూరు వైద్యశాలకు తీసుకువెళ్లి కొమరోలు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నాయక్ ప్రకాశం జిల్లా కొమరోలు మండల పరిధిలోని అలసందలపల్లి గ్రామం వద్ద ఈరోజు రాత్రి 7 గంటలకు రోడ్డు పక్కన వాకింగ్ చేస్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనంలో వస్తున్న మరో వ్యక్తి ఢీకొట్టడంతో వాకింగ్ చేస్తున్న వ్యక్తి కాలు విరిగి రోధిస్తుండగా అటువైపుగా వెళ్తున్న కొమరోలు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ల నాయక్ వాహనాన్ని ఆపి కాలు విరగొట్టుకున్న వ్యక్తిని పోలీసు వాహనం లో ఎక్కించుకొని గిద్దలూరు డి జె ఆర్ హాస్పిటల్ కు తరలించి అక్కడ వైద్య సేవలను అందించే ఏర్పాటు చేశారు. పోలీసు వాహనంలో ప్రమాదం జరిగిన వ్యక్తిని వెంటనే తీసుకువెళ్లిన సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ల నాయక్ ను అక్కడ ప్రజలు అభినందించారు...

# గుండెపోటు మరియు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి



**కంకిపాడు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ప్రజా జీవన సైదులు క్యాన్సర్ మహమ్మారి కింద పోటు ముప్పు తీవ్ర రూపం దాల్చి ప్రాణాంతకం అయ్యే వరకు తెలియని పరిస్థితుల్లో జీవిస్తున్న క్రమంలో ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు నిర్వహించే పథకాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గుండెపోటు మరియు క్యాన్సర్ నిర్ధారించే ఎస్టి- సెగ్మెంట్ ఎలివేషన్ మాయో కార్డియాల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు, సార్విత్రిక క్యాన్సర్ పరీక్ష ,పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలన్నారు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు,ఏఎన్ఎంలు ప్రతి ఇంటికి వెళ్లి నోటి, రొమ్ము,గర్భాశయ, ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. ముఖ్యంగా మహిళలు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 238 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్, జిల్లా ఆస్పత్రులకు ఎవరైనా ఛాతి నొప్పితో వెళితే వెంటనే ఈసీజీ తీసి గుండె వ్యాధి నిపుణులకు పంపించి సలహా మేరకు గుండెకు రక్త సరఫరా మెరుగుదలకు అవసరమైన ఇంజక్షన్లు అందజేస్తారని పేర్కొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించండి..

● ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా.
● పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ సుజాత.



**హైదరాబాద్/ఎల్బీనగర్, నవంబర్ 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్లో డిప్యూటీ కమిషనర్ సుజాత తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఇంటింటి కుటుంబ సర్వేకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ సుజాత వివరిస్తూ.. ప్రజలు ఈ సర్వేకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఏమయ్యా సుభాష్.. ఓటర్ నమోదు శాతం బాగా పెంచావ్

● మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు ప్రశంసలు



**అమరావతి,నవంబర్ 6 (వార్తాప్రభ) :** మన మంచి కోరే వారే మనల్ని గద్దిస్తారు.. ప్రేమిస్తారు.వారేమన నిజమైన ఆప్తులు అని సీఎం చంద్రబాబు మరోసారి నిరూపించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ఈరోజు జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.రావయ్య సుభాష్ స్వల్ప కాలంలో వాటర్ నమోదు శాతాన్ని 90% దాటించి యువ నాయకుల సత్తా చూపించావు.అలా కసిగా పనిచేయాలి అంటూ ప్రోత్సహించారు. ఇదే దూకుడుతో పనిచేస్తే నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. అంటూ చంద్రబాబు కితాబు ఇచ్చారు. మంత్రివర్గంలో యువతకు ప్రాధాన్యత ఇచ్చింది కూడా అందుకే అంటూ ప్రశంసించారు. మంత్రి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సీఎం దృష్టికి వివరించారు.కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని హామీ ఇచ్చారు.సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి,స్వల్ప కాలంలో ఊహించని రీతిలో వాటర్ నమోదు 90 శాతం పైగా పెంచేందుకు కృషి చేసిన మంత్రి సుభాష్ ను అభినందించారు. యువకులైన మీలో ఉత్సాహం నింపేందుకు బాధ్యత గల సీఎంగా నా ప్రోత్సాహం, సహకారం,అవసరమైతే అప్పుడప్పుడు గద్దింపులు కూడా ఉంటాయని చమత్కరించారు. ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమం ప్రజలకు తెలిసేలా ప్రజా ప్రతినిధులు అంతా సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.

# పామాయిల్ పరిశ్రమ ఏర్పాటుకు సహకరించాలి

● పాప వినాశనంలో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్.



**ఘంటసాల/అవనిగడ్డ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** దివిసీమలో పామాయిల్ పరిశ్రమ ఏర్పడే స్థాయిలో ఆయిల్ పామ్ పంట విస్తరించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. బుధవారం ఘంటసాల మండలం పాపవినాశనం లంకలో పామాయిల్ సాగును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. మునిపల్లి బుజ్జి వ్యవసాయ భూమిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి తుడుపు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరగాలని ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు ఆకాంక్షించారన్నారు. రైతులు మార్కెట్ అవసరాలకు అనుగుణమైన పంటలు వేయాలని, దేశంలో ఆయిల్ పామ్, ఔషధ పంటలు వేయాల్సిన ఆవశ్యకత గురించి తనతో చెప్పిన మాటలు గుర్తు చేసుకున్నారు. నియోజకవర్గంలో ఏకైక పరిశ్రమ కేసీపీ షుగర్స్ మూతబడిన నేపథ్యంలో పామాయిల్ పరిశ్రమ అయినా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం ఐదు వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం ఉంటే పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉంటుందన్నారు. వరదలను సైతం తట్టుకునే ఆయిల్ పామ్ పంట సాగు ప్రయోజనాలు రైతులు గుర్తించి సాగు పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ పంటను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కృష్ణాజిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక ప్రగతికి అనువైన పంటల పట్ల రైతులు ఆసక్తి చూపాలని సూచించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జే.జ్యోతి మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు మండలాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నట్లు పరిశీలన బృందం నిర్ధారించినట్లు తెలిపారు. ఆయిల్ పామ్ పంట నలభై ఏళ్ల పాటు ఆదాయం ఇస్తుందన్నారు. దేశీయ ఆయిల్ ఉత్పత్తి రంగం స్వయం సమృద్ధి సాధించేందుకు దేశంలో నూనె ఉత్పత్తి వనరులు పెంచుకునేందుకు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు. రైతులు, ప్రభుత్వం, ఉండవల్లి ఆగ్రోస్ ఒప్పందం ద్వారా ఈ పంట విస్తీర్ణం పెంచేందుకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు వివరించారు. ఆయిల్ పామ్ మొక్కకు గాలి, వెలుతురు అందేందుకు ఇబ్బంది లేని ఎలాంటి అంతర్ పంటను అయినా రైతులు వేసుకోవచ్చని సూచించారు. పంట కలెక్షన్ సెంటరుకు చేర్చే వరకూ భద్రపరుచుకోవటానికి షెడ్ల నిర్మాణానికి సబ్సిడీ ఇస్తామన్నారు. పలు ఉద్యాన పంటలకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. ఉండవల్లి ఆగ్రోస్ డీజీఎం కొల్లా హరికృష్ణ మాట్లాడుతూ ట్రైపాడ్ అగ్రిమెంట్ ప్రకారం రైతులకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. వరదలను తట్టుకునే సామర్థ్యం ఆయిల్ పామ్ మొక్కలకే ఉంటుందన్నారు. తక్కువ నిర్వహణ వ్యయం, తక్కువ కూలీల ఖర్చుతో ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చన్నారు. రెండు మూడు గ్రామాలకు ఒక కలెక్షన్ పాయింట్ ఏర్పాటు చేస్తామని, అక్కడి నుంచి తామే ఫ్యాక్టరీకి తరలిస్తామన్నారు. రైతులు ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం, తాము అందిస్తున్న ప్రోత్సాహం, సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, తహసీల్దార్ బీ.విజయ ప్రసాద్, సర్పంచ్ కుంపటి అనిత, ఉద్యానవన శాఖ అధికారిణి జే.కీర్తిదేవీ, ఎంపీటీసీలు కుంపటి నాగేంద్ర బాబు, తాడికొండ చిన్నా, వీఆర్ఓ శివప్రసాద్, వీఏఏ ఎం.లావణ్య, రైతు సంఘం నాయకులు వేమూరి రత్నగిరి, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, అట్లూరి వెంకటేశ్వరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ఝాన్సీ లక్ష్మీబాయి పుట్టినరోజు వేడుకలు





**కంకిపాడు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలను విజయవాడ జూనియర్ కళాశాల ఇంద్ర టవర్స్ క్యాంపస్, మరియు గోసాల క్యాంపస్ ల యందు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. సుమారు 400 మంది రక్తదానం చేశారు, ఏజీఎంస్, డీన్స్, ప్రిన్సిపల్స్ అధ్యాపక మరియు అధ్యాపక ఇతర సిబ్బంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఝాన్సీ లక్ష్మీబాయికి శుభాకాంక్షలు తెలియజేసి ఆయుర, ఆరోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకున్నారు. రక్తదానం చేసిన దాతలను ఈ సందర్భంగా అభినందించారు.

# సకుటుంబ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే..

● ప్రజలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.
● పాల్గొన్న జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్





**హైదరాబాద్/ఎల్బీనగర్, నవంబర్ 6 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో సిబ్బంది ఖచ్చితమైన సమాచారం సేకరించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోగల వీవీ.నగర్ కాలనీ, సీసాల బస్తీలో నిర్వహించిన కార్యక్రమానికి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ సుజాత, BRS నాయకులు పాల్గొన్నారు.

# పూతలో పురుగు నివారణకు సూచనలు




**కంకిపాడు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** మండలంలోని దావులూరు, ప్రొద్దుటూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు దీనిలో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఈ మాధురి కిరణ్ పంట పొలాలను పరిశీలించి రైతులతో రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాధురి కిరణ్ మాట్లాడుతూ పోత దశలో పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందులు పిచికారి విధానం, సస్యరక్షణపై తీసుకోవాల్సిన చర్యల గురించి సూచించినట్లు తెలిపారు. రెండో పంట మినుముకు బదులుగా బంతి లేదా కంది పంటను వేసుకోవాలని దీని వల్ల చేనుకు తర్వాత పంటకు సారవంతం పెరగడమే కాకుండా దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది సురేష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగాయలంకలో ఐటీ దాడుల కలకలం

**నాగాయలంక/అవనిగడ్డ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా నాగాయలంకకు చెందిన ప్రముఖ రొయ్యల వ్యాపారి చెన్ను లక్ష్మణరావు స్వగృహం , ఐస్ ఫ్యాక్టరీ, ఇతర సంస్థలపై ఏక కాలంలో ఐటీ అధికారుల దాడులు స్థానికంగా కలకలం రేకెత్తించాయి.బుధవారం ఉదయం నుంచే ఐటి అధికారులు ఒక్కసారిగా సోదాలు చేపట్టడంతో కొద్ది సేపు ఏంజరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది.ఐటి అధికారుల దాడుల సమాచారం నిర్ధారణ కావడంతో గందరగోళానికి తెరపడింది. ప్రముఖ రొయ్యల ఎక్సపోర్టర్, వైసీపీ నేత గ్రంథి శ్రీనివాస్ తో ఉన్న సంబంధాల నేపథ్యంలోనే ఐటి దాడులని వ్యాపార వర్గాల్లో ఊహాగానాలు వెలువడుతున్నాయి.

# బాలల చట్టాలపై అవగాహన ఉండాలి - సిడిపివొ పుష్పలత





**మైలవరం,నవంబర్ 6 (వార్తాప్రభ) :** బాలల హక్కులు,చట్టాలపై అవగాహన ఉండాలని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్ట్ సిడిపివొ కె.పుష్పలత అన్నారు.స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో బాలల చట్టాలు కిశోరి వికాసం బేటీ బచావో- బేటీ పడావో బాలల చట్టాలపై అవగాహనా మరియు సామర్థ్యం పెంపుదల అనే అంశాలపై బుధవారం సదస్సు నిర్వహిం చారు.ఈ సదస్సు కు ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రొటెక్షన్ స్కీమ్ ప్రతినిధు లు వై.జాన్సన్, ఎం.జీవన్ కుమార్, తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, హాజర య్యారు.ఈ సందర్భంగా సిడిపివొ పుష్పలత బాల్య వివాహాలు, మహిళల లు మరియు బాలికలపై మానవ అక్రమ రవాణా గురించి అవగాహన కలిగించా రు.వై.జాన్సన్, ఎం.జీవన్ కుమార్ లు బాలల పరిరక్షణ, బాలలంటే ఎవరు, వారి హక్కులు, లింగ వివక్షత, జె జె యాక్ట్ గురించి, పోక్సో యాక్ట్ ఇతర బాలల చట్టాలపై అవగాహన కల్పించా రు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్ట్ జి.కొండూరు, వెలగలేరు సెక్టార్ల సూపర్వైజర్లు, లక్ష్మీ కటాక్షం, అన్నమ్మ,ఎంఎస్ కె లు,వివొఎ లు,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ లో క్లిష్టతర ఎముకల చికిత్సలు విజయవంతం..



**కాకినాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఎముకల వైద్య విభాగంలో రెండు క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు చేయటం జరిగింది. వివరాల్లోకి వెళితే గైగలపాడు గ్రామం, కాకినాడ మండలంకు చెందిన 42 సంవత్సరముల వయస్సు గల వాసంశెట్టి అప్పారావుకి 2 సంవత్సరముల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు తొడ ఎముక మోకాలు దగ్గర భాగంలో పూర్తిగా నుజ్జు అయినది. దానికి అప్పుడు శస్త్రచికిత్స వేరే చోట చేయించు కోవడం జరిగినది. అప్పటి నుండి నడక విషయంలో ఇబ్బంది రీత్య కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రితో ఎముకల విభాగాధిపతి డా.విఠల్ ని కలవటం జరిగింది. దానికి విఠల్ వెంటనే స్పందించి క్లిష్టతరమైన శస్త్ర చికిత్సను హైబ్రిడ్ ఇలిజరీవ్ టెక్నిక్ ను డావణ్య- కుమారి జి.జి.హెచ్ సూపరింటెండెంట్ ప్రోత్సాహంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య బృందంలో డా. రాజు అయ్యంగార్, ప్రొఫెసర్ నిమ్స్ హైదరాబాద్ సహకారంతో, ప్రొఫెసర్ హెచ్ ఓ.డి. డా. వీటల్, ప్రొఫెసర్ డా. పార్థశారధి, ప్రొఫెసర్ డా. జి. ఎస్. ముఖర్జీ, అనస్థీషియ ప్రొఫెసర్ హెచ్ ఓ.డి.డా.. విష్ణువర్ధన్ , ఆర్థోపెడిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. కేతన్ కుమార్, డా. రామ్ కిషోర్,డా. నవ్వ,డా. నిరూప మరియు నర్సింగ్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. ఇదే తరహా శస్త్రచికిత్సను 24 గంటల అర్థో పెడిక్ ఆపరేషన్ థియేటర్, ఇదే వైద్య బృందం మరొకరికి కూడా ఇదే రోజు సాయంత్రం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ వైద్య బృందానికి జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి ప్రత్యేక అభినందనలను తెలిపారు.

# 100 శాతం బీమా క్లెయిమ్‌ల పరిష్కారంపై దృష్టిపెట్టండి

● ఇప్పటికే పూర్తయిన 98.20 శాతం క్లెయిమ్‌ల పరిష్కారం. ● బాధితులకు చేయూతనివ్వడంలో బీమా సంస్థల కృషి భేష్ ● ఎన్టీఆర్ ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా





**విజయవాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** వరద ప్రభావిత ప్రాంత ప్రజల వాహనాలు, వివిధ ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో బీమా సంస్థలు చూపిన చొరవ ప్రశంసనీయమని.. ఇప్పటికే 98.20 శాతం క్లెయిమ్‌ల పరిష్కారం పూర్తయిందని, మిగిలిన కొద్దిపాటి క్లెయిమ్‌లను కూడా త్వరితగతిన పరిష్కరించాలని బీమా సంస్థలకు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా.. డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహంతో కలిసి బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బీమా సంస్థల వారీగా నమోదైన క్లెయిమ్‌లు, పరిష్కరించిన క్లెయిమ్‌లు, ఇంకా మిగిలియున్న క్లెయిమ్‌లపై చర్చించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ 12,638 మోటార్ వాహనాల క్లెయిమ్‌లు, 2,821 ఆస్తుల క్లెయిమ్‌లతో కలిపి మొత్తం 15,459 క్లెయిమ్‌లు నమోదు కాగా 605 ఉపసంహరణ, 325 తిరస్కరణకు గురైన క్లెయిమ్‌లు పోనూ 14,529 నికర క్లెయిమ్‌ల్లో ఆన్ అకౌంట్, అండర్ ఆక్షన్‌తో సహా 98.20 శాతం క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్ చేయడం జరిగిందన్నారు. బీమా క్లెయిమ్‌ల పరిష్కారంపై గౌరవ ముఖ్యమంత్రి తొలినుంచి ప్రత్యేకంగా దృష్టిసారించారని.. ఎలక్ట్రిక్ వాహనాల విడి భాగాలు లభ్యత తక్కువగా ఉండటం, అటాచ్‌మెంట్ రుణాలు, ఆర్సీ క్యాన్సిలేషన్ తదితరాల వల్ల కొన్ని క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని.. వీటిని త్వరితగతిన పరిష్కరించి, సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తిచేయాలని నిధి మీనా సూచించారు. సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.ప్రవీణ్, జీఎం-డీఐసీ బి.సాంబయ్య , వివిధ బీమా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

# తిరుపతి ప్రెస్ క్లబ్ సొంత భవనానికి, జర్నలిస్టుల ఇంటి స్థలాలకు కట్టుబడి ఉన్నాం

● ఘనంగా తిరుపతి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు







**తిరుపతి,నవంబర్ 6 (వార్తాప్రభ) :** తిరుపతి ప్రెస్ క్లబ్ సొంత భవనానికి, అలాగే జర్నలిస్టుల ఇంటి స్థలాలు మంజూరు చేసేందుకు కట్టుబడి ఉన్నామని తిరుపతి , చంద్రగిరి, పూతలపట్టు ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, మురళీమోహన్ స్పష్టం చేశారు. తిరుపతి తుడా కచ్చపి సమావేశ మందిరంలో బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తొలుత ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం చేత ఎన్నికల అధికారి బొమ్మల మురళి ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా ఆర్ మురళి, కార్యదర్శిగా బాలచంద్ర, కోశాధికారిగా చంద్రబాబు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో పాటు టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి చిత్తూరు ఎంపీ ప్రసాద్, అలాగే తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, వేదిక్ యూనివర్సిటీ విసి రాణి సదాశివమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్టు సోదరులకు సొంత భవనం ఇవ్వడంతో పాటు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జర్నలిస్టు సోదరులు మాకు సహాయ సహకారాలు అందిస్తే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతిని రాకెట్ వేగంతో మరింత అభివృద్ధి చేసి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి నేతల గొప్పతనాన్ని నలు దిశల చాటి చెబుతామన్నారు. అంతేకాకుండా గంజాయి మత్తు నుండి యువతను కాపాడుతామన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తిరుపతి పట్టణంలో జర్నలిస్టు సోదరులకు సొంత భవనానికి, ఇంటి స్థలాలకు స్థలాలు లేకుంటే చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో రూరల్ ప్రాంతంలో స్థలాలు ఇచ్చి వారికి అండగా ఉంటామన్నారు. గంజాయి అనేది చంద్రగిరి నియోజకవర్గంలో ఎక్కడ లేకుండా గట్టి నిగా పెట్టడంతో పాటు గంజాయిని ఎక్కడికక్కడే అరికట్టేందుకు తగు చర్యలు పోలీసులు ద్వారా తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే పూతల పట్టు మురళి మోహన్ తో జర్నలిస్టు సోదరుల సమస్యలపై పలు తపాలా చర్చించుకోవడం జరిగిందన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ ఒక జర్నలిస్టుగా ఎమ్మెల్యేగా జర్నలిస్టు సమస్యలను క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు తెలుస్తుంది అని వారి యోగక్షేమాలను గుర్తించుకోవడంతోపాటు తిరుపతి ప్రెస్ క్లబ్ కు సొంత స్థలం అలాగే జర్నలిస్టు ల ఇంటి స్థలాలు ఇచ్చేందుకు సుముఖముగా ఉన్నామని తన వంతు పూర్తి సహాయ సహకారాలు జర్నలిస్టు సోదరులకు ఉంటాయని స్పష్టం చేశారు. అనంతరం టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సోదరుల సమస్యలను పరిష్కరించడంలో మేము ముందున్నామని దీనిపై అవసరమైతే బిజెపి ఉన్నత అధికారులతో మాట్లాడతామని చెప్పారు. ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు వారి అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ గంజాయి అనే మాట తిరుపతి జిల్లాలో వినపడనీయకుండా చేస్తామని అయితే గంజాయి గురించి జర్నలిస్టు మిత్రులకు ఎవరికైనా తెలిసిన తమకు తెలియజేయాలే తప్ప పేపర్లో తప్పుడు కథనాలు రాస్తే వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జర్నలిస్టులతో తనకు 25 ఏళ్ల అనుబంధం ఉందని అన్నారు. వారికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులు వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం కళాకారుల పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. అంతకుముందు తిరుపతి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శి ఆర్ మురళి, బాలు మాట్లాడుతూ తిరుపతి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై విజయవంతం చేసిన జర్నలిస్టు సోదరులు వారి కుటుంబ సభ్యులకు పార్టీలకు హాజరైన పలువురు ప్రముఖులకు పెద్దలకు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సోదరులు నూతన కమిటీ నేతలు సభ్యులు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నేతలు సభ్యులను పలువురు శాలువలు పుష్ప గుచ్చాలతో సత్కరించి అభినందించారు.

## వాహనం నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలి - రూరల్ ఎస్.ఐ చంటిబాబు



**గుడివాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** వాహనం నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ ఉంటేనే వాహనం నడపాలని లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామాని రూరల్ ఎస్.ఐ ఎన్. చంటి బాబు తెలిపారు. బుధవారం బైపాసు రోడ్డులో రూరల్ ఎస్ఐ చంటిబాబు అధ్వర్యంలో వాహనాలు తనీఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి వాహనానికి తప్పనిసరిగా సి బ్క్, లైసెన్స్ ఉండాలన్నారు. కొంతమంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారికి ట్రాఫిక్ నిబ్బందనలు తెలియకపోవడంతో ఇష్టానుసారంగా వాహనం నడిపి యాక్సి డెంట్స్‌కు గురి అవుతున్నట్లు తెలిపారు. ఈ తనీఖీలలో సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరిలో కొత్త రేషన్ కార్డులు!



**విజయవాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఏపీలో వచ్చే ఏడాది జనవరిలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొత్తగా పెళ్లైన జంటలతో పాటు అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్న వారికి కొత్త డిజైన్‌తో రేషన్ కార్డులు అందజేయనుంది. ఈ మేరకు పౌర సరఫరాల శాఖ అధికారులు కొత్త డిజైన్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఏపీ డ్రోన్ పాలసీకి ఆమోదం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం పరిశీలన చేస్తోంది.

**6.ఆర్థిక శాఖ:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (రెగ్యులేషన్ ఆఫ్ ఏజ్ ఆఫ్ సూపర్‌యాన్యుయేషన్) చట్టం - 1984 పరిధిలోకి వచ్చే జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయస్సును 60 నుండి 61 సంవత్సరాలకు తే.01.11.2024దీనుండి పెంచడానికి సంబందిత చట్టంలోని సెక్షన్ 3(1?) ని సవరించడానికి రూపొందించిన ముసాయిదా బిల్లుకు రాష్ట్రమంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**7.రెవిన్యూ (వాణిజ్యపన్నులు):** -ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టం, 2017 (2017 చట్టం 16)ను సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను (సవరణ) బిల్లు, 2024 ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**8.రెవిన్యూ (ఎక్సైజ్):** ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ (సవరణ) ఆర్డినెన్స్, 2024 (A.P. ఆర్డినెన్స్ నం.4 ఆఫ్ 2024), ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ (సవరణ) ఆర్డినెన్స్, 2024 (A.P. ఆర్డినెన్స్నం.5 ఆఫ్ 2024) మరియు ఆంధ్రప్రదేశ్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్, ఫారిన్ లిక్కర్‌లో వాణిజ్య నియంత్రణ) ఆర్డినెన్స్, 2024 (?.?. ఆర్డినెన్స్ నం.6ఆఫ్ 2024) తదితర ఆర్డినెన్సుల స్థానంలో రూపొందించబడిన మూడు ముసాయిదా బిల్లులకు రాష్ట్రమంత్రి మండలి ఆమోదం తెలుపుతూ రాష్ట్రశాస సభ ముందుంచేందుకు అనుమతించింది. నాసిరకం మద్యంతో గత ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే.. మా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నూతన మద్యం విధానం అమలు చేయడం జరుగుతోంది.

**9.సాధారణపరిపాలనావిభాగం (GAD) :** చిత్తూరు జిల్లా కుప్పం ప్రధాన కేంద్రంగా కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (KADA) పునరుద్ధరణకు మరియు దాని పరిధిలోని (4) మండలాలు మరియు (1) మున్సిపాలిటీ సమగ్ర ఆర్థిక వృద్ధి, అభివృద్ధి, స్థిరమైన అభివృద్ధి సాధిస్తూ పేదరికాన్నినిర్మూలించాలనే లక్ష్యంతో ఇప్పటికే తే.09.07.2024దీన జారీ చేయబడిన G.O.Ms.No.58, G.A (SC.A) ఉత్తర్వులను ధృవీకరిస్తూ (Ratification) రాష్ట్రమంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**10.సాధారణపరిపాలనావిభాగం (GAD) :** పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికై పిఠాపురం ప్రధాన కేంద్రంగా పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (PADA) ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**11.పురపాలకమరియుపట్టణాభివృద్ధిశాఖ:** APCRDA సహజ పరిధి అయిన 8,352.69 చ.కి.లను పునరుద్ధరించేందుకు 1069.55 చ.కి. సత్తెనపల్లి మున్సిపాలిటీని మరియు పల్నాడు జిల్లాలోని PAUDA పరిధిలోని ఆరు మండలాల్లోని 92 గ్రామాలను మరియు బాపట్ల జిల్లాలోని BAUDA పరిధిలోని 5 మండలాల్లోని 62 గ్రామాలను APCRDA పరిధిలోకి తీసుకువచ్చేందుకు రాష్ట్రమంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇటీవల రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునః ప్రారంభించారు.. -ఉద్దండరాయునిపాలెం వద్ద సీఆర్డీఏ భవన పనులు ప్రారంభించారు..

**12.సాంఘికసంక్షేమశాఖ:** -కోర్సు పూర్తి అయిన వెంటనే విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయాలనే లక్ష్యంతో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల (ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్) చెల్లింపు విధానాన్ని మార్చేందుకై G.O.Ms.No.76 SW (Edu.I) Dept., తేదీ 21.11.2023 ను సవరించేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈనూతన విధానం ద్వారా 2024-25 విద్యాసంవత్సరం నుండి SC లు కాకుండా ఇతర విద్యార్థులందరికీ సంబంధించి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను (ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్) సంబందిత కళాశాలల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేయడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో అమలు చేసిన విధానానికి ప్రస్తుత ప్రభుత్వం స్వస్తి పలికింది. -2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను.. విద్యార్థులకు సంబంధం లేకుండా యాజమాన్యాల అకౌంట్‌లలోకి జమచేయడం జరిగేది. -గత ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల యాజమాన్యాలు నిర్దేశిత గడువుకు ఫీజుల్ని చెల్లించాల్సిందేనని విద్యార్థులపై ఒత్తిడి తీసుకొచ్చేవారు. -ఈ క్రమంలో కొంతమంది విద్యార్థులు ఫీజులు కట్టలేక పరీక్షలు కూడా రాయలేదనే విమర్శలు ఉన్నాయి. -ఈ ఇబ్బందులన్నింటినీ గమనించిన ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కాలేజీ యాజమాన్యాల అకౌంట్‌లలోకే జమ చేయాలని నిర్ణయం తీసుకుంది.

**13.ఆరోగ్య వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ:** కాకినాడ జిల్లా పిఠాపురంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా రూ.38,32,37,720/- (నాన్రికవరింగ్వ్యయం రూ.34,00,00,000/- మరియు రికరింగ్ (హెచ్ఆర్) వ్యయంరూ.4,32,37,720/-) అంచనా వ్యయంతో అప్‌గ్రేడ్ చేయడంతో పాటు 66 నూతన పోస్టులనుమంజూరు చేసేందుకు చేసినప్రతిపాదనలకుమంత్రి మండలి ఆమోదం తెలిపింది. -దీని ద్వారా 5-6 లక్షల మందికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం జరుగుతుంది.

**14.ఇంధన శాఖ:** -ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) చట్టం, 2020 లోని సెక్షన్ 3ని సవరించడానికి ముసాయిదా బిల్లు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 1990 లో 6 పైసలు ఉన్న ఎలక్ట్రిసిటీ డ్యూటీ ని 2020 లో రూ.1.00 కు పెంచడం జరిగింది. అయితే ప్రైవేటు పెట్టుబడిదారులు ఈ ఎలక్ట్రిసిటీ డ్యూటీ నుండి తప్పించుకునేందుకు కోర్టులకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో ఎలక్ట్రిసిటీ డ్యూటీ బకాయిలను వసూలు చేసేందుకు ఈముసాయిదా బిల్లును రూపొందించండం జరిగింది.

**15.పరిశ్రమలు మరియు వాణిజ్యం:** APIIC యొక్క రాష్ట్ర స్థాయి కేటాయింపు కమిటీ సిఫారసుల ప్రకారం (ప్రతి కేసుకు 50 ఎకరాల కంటే తక్కువ), APIIC యొక్క కేటాయింపు నియమాల ప్రకారం, తే. 21.10.2024 దీన జరిగిన రాష్ట్ర స్థాయి కేటాయింపు కమిటీ (SLAC) సమావేశం లో 311 పారిశ్రామిక భూమి కేటాయింపులకై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. గతంలో జారీ చేయబడిన G.O.Ms.No.571, రెవెన్యూ (అసైన్‌మెంట్.I) విభాగం, తేదీ 14.09.2012 ప్రకారం 50 ఎకరాల వరకు APIIC ద్వారా పరిశ్రమల యూనిట్లకు భూమని కేటాయించే విదానాన్ని పునరుద్ధరించేందుకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

**16.రవాణా, రహదారులు మరియు భవనాలు:** -అవుటర్ రింగ్ రోడ్, అమరావతి సిటీ మరియు విజయవాడ తూర్పు బైపాస్ మంజూరు కోసం పరిశీలనకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. -రాజధాని అమరావతికి అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ను 189 కిలోమీటర్ల పొడవున నిర్మించాలన్నది ప్రతిపాదన.

## చెత్త సేకరణ విషయంలో అలసత్వం చేస్తే చర్యలు తప్పవు - మున్సిపల్ కమిషనర్



**గుడివాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** మున్సిపల్ సిబ్బంది చెత్త సేకరణ విషయంలో అలసత్వం చేస్తే చర్యలు తీసుకుంటమాని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు హెచ్చారించారు. బుధవారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావుతో కలసి పట్టణంలోని నెహ్రూ చౌక్, రాజేంద్రనగర్, ఏలూరురోడ్డు, కోతిబొమ్మసెంటర్, బంటుమిల్లిరోడ్, విజయవాడరోడ్, బైపాస్ రోడ్, ఆర్.టి.సి బస్టాండ్ రోడ్ తదితర ప్రాంతాలలో శానిటేషన్ పనులను పరిశీలించారు. అనతరం పలు హొటలో పరిశుభ్రత ప్రమాణాలు తదితర వాటిని పరిశీలించారు. అనతరం అయన మాట్లాడుతూ చెత్త సేకరణ, వెహికల్స్‌లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది పనులు విషయంలో అలసత్వం చేస్తే సహించేది లేదన్నారు. ప్రతి వార్డులోని చెత్త తొలగించిన చోట బ్లీచింగ్, సున్నం చేయాలన్నారు. ప్రతిరోజు మధ్యహనం గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి డ్రైన్స్ క్లీనింగ్, పిచ్చిమొక్కలు, కాలువలు శుభ్రం చేసేలా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చూడలన్నారు. ప్రతిరోజు రాత్రి 3 వార్డులలో ఫాగింగ్ చేయాలన్నారు.

## ఎస్‌పిఎస్ పాఠశాల క్రీడాకారులు ఖో-ఖో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపిక అభినందనీయం - పాఠశాల హెచ్‌ఎం రాణి



**గుడివాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఎస్‌పిఎస్ పాఠశాల విద్యార్థులు ఇటివల జరిగిన రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలలో అడర్ 18 జూనియర్స్ విభాగంలో కృష్ణా జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించింది జాతీయ స్థాయికి ఎన్నిక అవడం అభినందనీయమాని పాఠశాల హెచ్‌ఎం రాణి అభినందించారు. బుధవారం జాతీయస్థాయికి ఎన్నికైన విద్యార్థులకు అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయస్థాయిలో జరిగే పోటిలకు తుపాకుల తిమోతి, ఆసిఫ్‌ఖాన్, కె.జయ సూర్యతేజలు ఈ నెల 26 నుండి 30వ తేది వరకు ఉత్తర ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఇటివల జరిగిన 68వ ఖో-ఖో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 17 సంవత్సరముల బాల బాలికల విభాగంలో కృష్ణాజిల్లా బాలురు జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించిందిచండం జరిగిందన్నారు. ఈ పోటీల నుండి జాతీయస్థాయిలో జరిగే క్రీడాకారులు డి.రాకేష్, సాజిద్‌ఖాన్, అయోధ్యలు కూడ ఉత్తర ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు గుడివాడ ఉప విద్యాశాఖ అధికారిని ఐ.పద్మారాణి, డి.సి.బి చైర్మన్ జాన్ సాహెబ్, కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘ చీఫ్ పాటర్న్ కె.అవినాష్, కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘం చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అధ్యక్ష కార్యదర్శుల మడక ప్రసాద్, మద్దినేని సత్యప్రసాద్‌లు అభినందించారు.

# టీటీడీ చైర్మన్ గా బి.ఆర్.నాయుడు ప్రమాణ స్వీకారం



**తిరుమల,నవంబర్ 6 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల మండలి చైర్మన్ గా బి.ఆర్.నాయుడు బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ బి.ఆర్.నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ భూ వంహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి ఆలయానికి విచ్చేశారు. ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ అధికారులు బి.ఆర్.నాయుడుకు స్వాగతం పలికారు. ఆలయంలో బంగారు వాకిలి వద్ద టీటీడీ ఈవో జె.శ్యామలరావు బి.ఆర్.నాయుడు తో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకోగా రంగ నాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈవో చైర్మన్ ను శాలువతో సన్మానించి, స్వామివారి ప్రసాదం, చిత్రపటం, టీటీడీ డైరీలు, క్యాలెండర్ లు అందించారు.అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులుగా దేవాదాయశాఖ సెక్రటరీ సత్య నారాయణ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జంగా కృష్ణమూర్తి, మల్లెల రాజశేఖర్ గౌడ్, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఎం.ఎస్.రాజు, నర్సిరెడ్డి, బూంగునూరు మహేందర్ రెడ్డి, అనుగోలు రంగ శ్రీ, శ్రీ ఆనంద్ సాయి, జానకి దేవి తమ్మిశెట్టి, ఆర్.ఎన్.దర్శన్, ఎం.శాంతారామ్, ఎస్.నరేష్ కుమార్, డాక్టర్ ఆదిత్ దేశాయ్ లు ప్రమాణం స్వీకారం చేశారు. వీరిచే టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. వీరికి రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదాలు అందించగా అధికారులు శ్రీవారి చిత్ర పటం, డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. కాగా మధ్యాహ్నం 2 గంటలకు పి.రామ్మూర్తి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, ప్రశాంతి, భాస్కర్ లు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188